

దూసుకువస్తోన్న తుఫాన్

రైతుల్లో.. దిత్వా దడ



- అక్కడక్కడ వర్షం.. అన్నదాతల ఆందోళన
- నేడు, రేపు భారీ వర్షాలన్న వాతావరణశాఖ
- నిజాంపట్నం పోర్టులో మూడో ప్రమాద హెచ్చరిక
- పంట కాపాడుకునేందుకు రైతుల ఉరుకులు పరుగులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)
దూసుకువస్తోన్న దిత్వా తుఫాన్ రైతుల గుండెల్లో దడ పుట్టిస్తోంది. దిత్వా తుఫాన్ ప్రభావం ఆదివారం అక్కడక్కడ కనిపించింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉంటే, మధ్యాహ్నం నుంచి చిరు జల్లులు మొదలయ్యాయి. బాపట్ల జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ పల్నాడు, గుంటూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ఇచ్చింది. దీంతో రైతుల్లో మరింత గుబులు మొదలైంది. ఆరబెట్టిన ధాన్యం తడిచిపోకుండా కాపాడుకునేందుకు పరుగులు పెట్టారు. ఉదయం నుంచి రాత్రి వరకు చలిగాలులు వీచాయి. తుఫాన్ ప్రభావంతో సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ హెచ్చరికలు అన్నదాతలకు కంటిపై కునుకులేకుండా చేస్తున్నాయి. దాదాపు వరి పంట కోతకు వచ్చింది. తుఫాన్ హెచ్చరికలతో జిల్లావ్యాప్తంగా యంత్రాలతో ముమ్మరంగా నూర్పిళ్ల చేస్తున్నారు. కల్లాల్లోనే ఉన్న ధాన్యం రాశులను ఇళ్లకు తరలించేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఆదివారం ఆకాశం మేఘావృతమైంది. కొన్ని గ్రామాల్లో చినుకులు కూడా పడ్డాయి. ఆరబోసిన ధాన్యం తడిచిపోతుందేమోనన్న భయం ఒకపక్క, కోతకోసి చేలల్లోనే వదిలిన వరి ఓదెలు తడిస్తే, రంగు మారిన ధాన్యం కొనరేమోననే ఆందోళన మరోపక్క.. ఎటు చూసినా రైతన్నల ఉరుకులు పరుగులే. టార్పాలిన్ పట్టాలు పట్టుకుని ఆరబోసిన ధాన్యంపై కప్పేందుకు (మిగతా 7లో)

బాపట్ల జిల్లా : ఆరెంజ్ అలెర్ట్
గుంటూరు జిల్లా : ఎల్లో అలెర్ట్
పల్నాడు జిల్లా : ఎల్లో అలెర్ట్



నరసరావుపేట : రోడ్డుపై ఆరబోసిన ధాన్యం

తీరంలో తీవ్ర ప్రభావం..

దిత్వా తుఫాన్ కదలికల తీరును చూస్తే తీర ప్రాంత పరిధిలోని 8 మండలాలపై అధిక ప్రభావం చూపవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. రేపల్లె, నిజాంపట్నం, బాపట్లతో పాటు కర్లపాలెం మండలాల్లో భారీ వర్షాలు కురవనున్నాయని అంచనాలు ఉన్నాయి. అద్దంకి, పర్చూరు నియోజకవర్గాలతో పాటు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పలు ప్రాంతాల్లో సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందనే అంచనాను వాతావరణశాఖ వేస్తోంది. కాగా తుఫాన్ సన్నద్ధతలో భాగంగా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. తుఫాన్ కారణంగా బాపట్ల సూర్యలంక సముద్రతీరాన్ని తాత్కాలికంగా మూసివేసినట్లు రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.

తీరంలో ఉధృతంగా అలలు..



నిజాంపట్నం హార్బర్‌లో 3వనెంబర్ ప్రమాద హెచ్చరిక ఎగురవేత

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫాన్‌గా మారడంతో సముద్రంలో ఆదివారం అలల ఉధృతి పెరిగింది. ఈదురు గాలులతో పాటు వర్షం కూడా పడింది. దీంతో నిజాంపట్నం హార్బర్‌లో 3వ నెంబరు ప్రమాద హెచ్చరిక ఎగురవేసినట్లు పోర్టు అధికారులు తెలిపారు. సముద్రంలో వేట చేసే మత్స్యకారులంతా తక్షణమే ఒడ్డుకు చేరాలని వాకీటాకీల ద్వారా సమాచారం అందజేశారు.

విద్యుత్‌శాఖ అప్రమత్తం

గుంటూరు: తుఫాన్‌పై విద్యుత్ శాఖ అప్రమత్తమైంది. గుంటూరు సర్కిల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు సర్కిల్ ఆప రేషన్ ఎస్ఈ చల్లా రమేష్ తెలిపారు. ఇప్పటికే అధికారులను అప్రమత్తం చేశామన్నారు. తుఫాన్‌తో విద్యుత్ పోల్స్, తీగలు నేలకూలే అవ కాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా వ్యవ హరించాలని సూచించారు. ప్రజలు విద్యుత్ సమస్య లపై కంట్రోల్ రూమ్ నెంబరు 9440817526కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.



రోడ్లకు.. నిధులు

- 3 జిల్లాలకు రూ.14.33 కోట్లు
- జనవరికల్లా మరమ్మతులు పూర్తి

గుంటూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): గోతుల రోడ్లతో వాహన చోదకులు పడుతున్న ఇబ్బందులు తీరిపోనున్నాయి. రోడ్డుపై గుంత అనేది కనిపించకూడదని రాష్ట్ర ప్రభుత్వం రహదారులు భవనాల శాఖ జిల్లా అధికారులను ఆదేశించింది. మరమ్మతులకు నిధులు కూడా విడుదల చేసింది. ఫిబ్రవరి 28 నాటికి మరమ్మతులు పూర్తి చేయాలని తొలుత లక్ష్యంగా ఉన్నప్పటికీ డిసెంబరు 31కి రోడ్లపై గుంతలు కనిపించకుండా చేయాలన్నది అధికారులకు ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చింది. దీంతో అధికారులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. రహదారుల వార్షిక నిర్వహణ కింద రోడ్లపై గుంతలు పూడ్చడం కోసం ప్రభుత్వం గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు నిధులు కేటాయించింది. గుంటూరు జిల్లాలో రాష్ట్ర రహదారులకు సంబంధించి 9 పనులకు రూ.85.35 కోట్లు, ప్రధాన జిల్లా రహదారుల్లో 11 పనులకు రూ.134.25 కోట్లు, పల్నాడు జిల్లాలో రాష్ట్ర రహదారులకు సంబంధించి 15 పనులకు రూ.215.03 కోట్లు, జిల్లా రహదారుల్లో 17 పనులకు 206.33 కోట్లు, బాపట్ల జిల్లాలో రాష్ట్ర రహదారుల్లో 7 పనులకు 83.89 కోట్లు, జిల్లా రహదారుల్లో 7 పనులకు 108.27 కోట్లు కేటాయించింది. మొత్తంగా మూడు జిల్లాలకు రూ.14.33 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఏడాది జనవరి నాటికి గుంతలు లేని రోడ్లు ఉండాలన్న లక్ష్యంతో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం 'పాట్ హోల్ ఫ్రీ రోడ్స్' పేరుతో రోడ్ల మరమ్మతులు చేపట్టింది. అయితే అవి తాత్కాలిక మరమ్మతులు కావడం, ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు దెబ్బతినడంతో మళ్లీ చాలా రోడ్లు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో విధ్వంసమైన రోడ్ల దుస్థితిపై కిందటి వారం ఆంధ్రజ్యోతిలో ప్రత్యేక కథనం వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రహదారుల మరమ్మతులకు భారీగా నిధులు కేటాయించింది.

వైసీపీలో రగడ

- మాజీ ఎమ్మెల్యేల మధ్య కోల్డ్‌వార్
- కాకరేపుతున్న మహేష్‌రెడ్డి వ్యాఖ్యలు



కాసు మహేష్‌రెడ్డి



గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)
నరసరావుపేట వైసీపీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మధ్య ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరింది. ఇంతకాలం సైలెంట్‌గా ఉన్న కాసు నరసరావుపేట రాజకీయల్లో చురుగ్గా పాల్గొంటానని ఆదివారం ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు వైసీపీ వర్గీయుల్లో కాకరేపుతున్నాయి. నరసరావుపేటలో కాసు జోక్యం చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని డాక్టర్ గోపిరెడ్డి తరచూ వైసీపీ అధినేత జగన్‌కి ఫిర్యాదు చేస్తున్నారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఈ క్రమంలో నరసరావుపేటలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నా ఈ ఫిర్యాదులు ఏమిటని కాసు వర్గీయులు డాక్టర్ గోపిరెడ్డిని నిలదీస్తున్నారు. ఈ అంతర్గత కుమ్ములాటలు తాజాగా కాసు ప్రకటనతో బహిర్గతమయ్యాయి. మహేష్‌రెడ్డి ప్రకటనపై ఆయన వర్గం హర్షం వ్యక్తం చేస్తుండగా, గోపిరెడ్డి వర్గం జీర్ణించుకోలేకపోతున్నది. ఈ పరిస్థితుల్లో పార్టీ శ్రేణులు రెండు వర్గాలుగా విడిపోయే పరిస్థితులు నెలకొన్నాయని కొందరు నేతలు చెబుతున్నారు.

నరసరావుపేటలో 90 ఏళ్ల చరిత్ర మాది: మహేష్‌రెడ్డి

90 ఏళ్ల నుంచి మా కుటుంబం నరసరావుపేట రాజకీయాల్లో ఉందని ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మహేష్‌రెడ్డి తెలిపారు. కాసు కుటుంబానికి చెందిన బ్రహ్మానందరెడ్డి, వెంగళరెడ్డి, వెంకట కృష్ణారెడ్డి ఎన్నో పదవులు అలంకరించారన్నారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని వంటి పదవులు మినహా దేశంలో ఉన్న అన్ని ముఖ్య మైన పదవులను తన కుటుంబం నిర్వహించిందన్నారు. ఈ ప్రాంత రాజకీయాలు తనతో రాలేదని తనతో పోవని మహేష్‌రెడ్డి స్పష్టం చేశారు. తన తర్వాత తన కుటుంబం నుంచి ఎవరూ రాకూడదని కోరుకుంటూ జరుగుతున్న రాజకీయాలు నీచంగా ఉన్నాయన్నారు. తాను ఉన్నంత వరకు నరసరావుపేట రాజకీయల్లో చురుగ్గానే ఉంటానన్నారు. ఇందుకు తాను ఎమ్మెల్యే.. ఎంపీనో కావాల్సిన అవసరం లేదన్నారు. గురజాల అన్నం పెట్టిందని, గురజాలలో మిగిలిపోయిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని కాసు తెలిపారు. అంత మాత్రాన నరసరావుపేటను ఎందుకు వదిలేస్తానని ప్రశ్నించారు. జిల్లాలో కాసు కుటుంబం చేసినంత అభివృద్ధి ఎవరూ చేయలేదని, దీనిపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని తెలిపారు. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ఇప్పటివరకు సహకరించాను, భవిష్యత్‌లో కూడా సహకరిస్తానన్నారు. మసిపూసి మారేడు కాయ చందాన విమర్శలు చేస్తున్నారని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిస్తున్నారని విమర్శించారు. కాసు చేసిన వ్యాఖ్యాలు వైసీపీలో దుమారం రేపుతున్నాయి. ఇటువంటి ప్రకటన మహేష్‌రెడ్డి ఎప్పుడో చేయాల్సిందని, ఆలస్యమైనా తన వైఖరిని స్పష్టం చేశారని ఆయనవర్గం అభిప్రాయం వ్యక్తం చేసింది.

రెండు లారీలు స్వాధీనం

- కుంకలగుంటలో యథేచ్ఛగా మైనింగ్
- పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్ అధికారులు

నరసరావుపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా కుంకలగుంట ప్రాంతంలో మైనింగ్ చేసి గ్రావెల్‌ను తరలిస్తున్న రెండు లారీలను ఆదివారం నకరికల్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొన్ని నెలలుగా కుంకలగుంట రెవెన్యూ పరిధిలో అన్ సర్వే ల్యాండ్‌లో మట్టిని తవ్వి రవాణా చేస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారని ఆ గ్రామానికి చెందిన వారు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలను సామాజిక మాధ్యమాల్లో కూడా అప్‌లోడ్ చేశారు. ఈ క్రమంలో ఆదివారం పోలీసులు గ్రావెల్ రవాణా చేస్తున్న రెండు లారీలను స్వాధీనం చేసుకుని నకరికల్లు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయితే అక్రమ మైనింగ్‌ను రెవెన్యూ, మైనింగ్ అధికారులు అడ్డుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గతంలో మీడియాలో కథనాలు వచ్చిన సమయంలో మాత్రం మైనింగ్ అధికారులు కొలతలు తీసి అక్రమార్కుల గురించి ఆరా తీశారు. అయితే ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ వసూలు, బాధ్యులపై చర్యలు లేకపోవడంపై ఆరోపణలు వచ్చాయి. కుంకలగుంటతో పాటు నకరికల్లు, గుండ్లపల్లి గ్రామాల్లోనూ కొందరు అక్రమార్కులు గ్రావెల్‌ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆదివారం పోలీసులు లారీలను అదుపులోకి తీసుకోవడంతో అక్రమార్కులు తాత్కాలికంగా గ్రావెల్ రవాణాను నిలిపి వేశారు.



పోలీసుల అదుపులో అక్రమ గ్రావెల్ మైనింగ్ లారీలు

అనుమతి లేకుంటే చర్యలు

అనుమతులు తీసుకోకుండా ఎవరైనా మైనింగ్‌కు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కే పుల్లారావు హెచ్చరికలు జారీ చేశారు. అక్రమ మైనింగ్‌కు సహకరించే అధికారులపై కూడా చర్యలు తీసుకుం టామన్నారు.

గంజాయి ముఠా అరెస్టు

- 494 గ్రాముల హాష్ ఆయిల్ స్వాధీనం
- ఐదుగురి అరెస్టు

నకిలీ నోట్ల ఆశ చూపి.. రూ.8లక్షలతో పరార్

7

అక్క కళ్లల్లో ఆనందం కోసం బావ హత్య

- అడ్డొచ్చిన అతని తల్లినీ నరికేసిన మైనర్
- మరో ఇద్దరు మైనర్లతో కలిసి ఘాతుకం
- ధూళిపాళ్లలో తల్లీ కొడుకుల దారుణ హత్య

-11లో

గొలుసు దొంగల

హల్‌చల్

- నరసరావుపేటలో ప్రశ్నార్థకంగా పోలీసింగ్
- ఒంటరి మహిళలే లక్ష్యంగా చెలరేగిపోతున్న అగంతకులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)
జిల్లా కేంద్రం నరసరావుపేటలో గొలుసు దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. ఒంటరి మహిళలే లక్ష్యంగా అగంతకులు చెలరేగిపోతున్నారు. 15 రోజుల వ్యవధిలో పట్టణంలో రెండు ఘటనలు చోటుచేసుకున్నాయి. మహిళల మెడల్లో గొలుసులు అపహరించే అగంతకులు పట్టుకోండి చుద్దాం అన్నట్లుగా పోలీసులకు సవాల్ విసురుతున్నారు. నరసరావుపేటలో పోలీసింగ్ ప్రశ్నార్థకంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల బరంపేటలో ఇంటి ముందు ముగ్గు వేస్తున్న అభినయ అనే మహిళ మెడలో అగంతకులు బంగారం గొలుసు అపహరించారు. ఈ సంఘటన ఈ నెల 17న జరగ్గా ఆదివారం రావిపాడు రోడ్డులోని కాకతీయనగర్ వద్ద వీరరాఘవమ్మ అనే మహిళ మెడలో గొలుసు కాజేశారు. వరుస సంఘటనలతో మహిళలు భయాందోళనలకు గురవుతున్నారు. ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు వెనుకంజ వేస్తున్నారు. కాగా పట్టణంలో జరిగిన రెండు సంఘటనల్లో ఇద్దరు యువకులు బైకులపై వచ్చి గొలుసులు అపహరించారని తెలిసింది. పట్టణంలో ద్విచక్ర వాహనాల చోరీలు కూడా ఎక్కువగానే జరుగుతున్నాయి. ఇలా వరుస ఘటనలు జరుగుతున్నా అరికట్టడంలో పోలీసులు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. రావిపాడు రోడ్డులో రాత్రి వేళ గంజాయి బ్యాచ్ గొడవలకు దిగు తోంది. గంజాయి బ్యాచ్ ఆగడాలపై పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. పల్నాడు రోడ్డులో కూడా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం. గంజాయి విక్రయాలను అరికట్టడంలోనూ పోలీసులు విఫలమవుతున్నారన్న విమర్శలున్నాయి. జిల్లా కేంద్రంలో పోలీసు ఉన్నతాధికారులు ఉన్నా అగంతకులు లెక్కచేసే పరిస్థితులు కానరావడంలేదు.



బాలోత్సాహం



- ఆటపాటలతో మురిపించిన చిన్నారులు
- వేడుకగా ముగిసిన పల్నాడు బాలోత్సవం


నరసరావుపేట కల్చరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అబ్బుర పరిచిన అభినయం.. ఆకట్టుకున్న కళారూపాలు.. ప్రదర్శనలు.. కేరింతల మధ్య పల్నాడు బాలోత్సవం ఉత్సాహంగా ముగిసింది. శనివా రం స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల వేదికగా ప్రారంభమైన పిల్లల పండుగ ఆదివారంతో ముగిసింది. కళాశాల ప్రాంగణంలోని వివిధ వేదికల మీద చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్నంటాయి. తెలుగు లలిత కళాతోరణం ఆడిటోరియంలో జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి. కోలాటంలో రఘుకుల తిలకా.. అన్న పాట ఆహుతులను ఉర్రూతలూగించింది. లఘునాటికలలో విద్యార్థుల నటన అందరిని ఆకట్టుకుంది. రామాయణం బ్యాలే అందర్నీ అలరించింది. మట్టితో బొమ్మల తయారీ పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసింది. పర్యావరణ హితంగా చిన్నారుల వేషధారణలు సందేశాత్మకంగా ఉన్నాయి. బెస్ట్ ఫ్రం వేస్ట్, స్పెల్‌బీ, ప్రాజెక్టు పని, రంగవల్లులు, బుర్రకథ, కథ చెప్పడం, తెలుగు పద్యాలు, క్విజ్ వంటి అంశాల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. పట్టణ ప్రముఖులు బాలల ప్రతిభాపాటవాలు చూసి ముగ్ధులయ్యారు. ఆదివారం కావడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను సాంస్కృతిక కార్యక్రమాలను చూపించడానికి తీసుకురావడంతో బాలోత్సవం ఆద్యంతం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో నాగసరపు సుబ్బరాయగుప్తా, ఎంఏఎం కళాశాల అధినేత శేషగిరిరావు, రాకీ మీడియా అధినేత నల్లపాటి రామచంద్రప్రసాద్ తదితర ప్రముఖులు బాలల ప్రదర్శనలను తిలకించగా కమిటీ ప్రధాన కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





జేఈఈ మెయిన్ ఫిజిక్స్ ప్రిపరేషన్

కాన్సెప్ట్ తెలిస్తే కష్టం కాదు



టెన్త్, ఇంటర్ వంటి అకడమిక్ పరీక్షలకు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు తేడా ఉంది. అకడమిక్ పరీక్షల్లో మంచి మార్కుల కోసం పాఠ్య పుస్తకాల్లోని విజ్ఞానం సరిపోతుంది. అదే పోటీపరీక్షలకు లోతుగా అధ్యయనం చేయాలి. సిలబస్‌కు అనుగుణంగా ప్రిపేర్ కావాలి. మోడల్ పేపర్స్ సాధన చేయాలి. మాక్ టెస్టులకు హాజరుకావాలి. అలాగే ప్రతి మార్కు మంచి ర్యాంకు సాధనలో కీలకమే. ఈ నేపథ్యంలో జేఈఈ మెయిన్‌లో ఫిజిక్స్‌కు ఎలా ప్రిపేరైతే మంచిదో పరిశీలిద్దాం.

సబ్జెక్టు పరిజ్ఞానానికి తోడు ప్రాబ్లెమ్ సాల్వింగ్ స్కిల్స్ తెలియాలి. అందుకోసం క్లిష్టమైన వాటిని విశ్లేషించే సామర్థ్యాన్ని అలవర్చుకోవాలి.

- మొదట సబ్జెక్టుపై సిలబస్‌కు అనుగుణంగా సంపూర్ణ అవగాహన కలుగజేసుకోవాలి. తదుపరి రెగ్యులర్ ప్రాక్టీస్‌తో సబ్జెక్టుపై పట్టు లభిస్తుంది.
- వారాంతంలో జరిగే పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చినప్పటికీ ఇబ్బంది పడాల్సిందేమీ లేదు. ఫెయిల్యూర్‌ను సక్సెస్‌కు తొలిమెట్టుగా భావించాలి. అసలా ప్రశ్నను ఎలా అర్థం చేసుకున్నాం, సమాధానాన్ని కనుగొనే క్రమంలో ఎక్కడ తప్పు దొర్లింది అన్నది తెలుసుకుని, సరైన పద్ధతిలో దాన్ని నేర్చుకోవాలి. ఆ తప్పు పునరావృతం కాకుండా చూసుకోవాలి.
- ఒక సమస్యకు పరిష్కారం కనుగొనే పద్ధతిలో వేగమే కాదు, కచ్చితత్వానికీ ప్రాధాన్యం ఇవ్వాలి.

మార్కుల స్కోర్ పెంపు కోసం

- గడచిన ప్రశ్నపత్రాలను విశ్లేషించుకుంటే కొన్ని చాప్టర్లకే ప్రాధాన్యం ఇస్తున్నట్టు అర్థమవుతుంది. 75 శాతం ప్రశ్నలు 25శాతం చాప్టర్ల నుంచే వస్తున్నాయి. 25 ప్రశ్నలకు అంటే అందులో కనీసం 15 కి సమాధానాలు సరిగ్గా గుర్తించగలిగితే చాలు, సీటు గ్యారంటీ వస్తుంది.
- చాప్టర్ల వారీగా అవి... ప్రశ్నల లెక్కన మోడ్రన్ ఫిజిక్స్(4), కరెంట్ ఎలక్ట్రిసిటీ(3), ఎలక్ట్రోస్టాటిక్స్(2), రే ఆప్టిక్స్(2), మెకానిక్స్(5), వేవ్స్(3), థర్మోడైనమిక్స్(2)

ఎలా చదవాలంటే?

- డిసెంబర్ నెలంతా రోజుకు ఒక చాప్టర్ చొప్పున సబ్జెక్టు అంతా చదవాలి.
- డివైడ్ అండ్ కాంకర్ అంటే చాప్టర్‌ను అయిదారు భాగాలుగా విభజించుకుని పట్టు సాధించాలి.
- కాన్సెప్ట్‌ను అర్థం చేసుకునేందుకు షార్ట్ నోట్స్‌ని ఉపయోగించాలి. ప్రాబ్లెమ్‌ని సాల్వ్ చేసే పద్ధతిలో కాన్సెప్ట్‌ను అర్థం చేసుకునే పద్ధతిని తెలుసుకోవాలి.
- ప్రతి రోజూ పది నుంచి ఇరవై ప్రాబ్లెమ్స్ సాల్వ్ చేయాలి. ఎక్కడైనా తప్పు దొర్లితే దాన్ని కనీసం అయిదారు సార్లు ప్రాక్టీస్ చేయాలి.
- ప్రతి అదివారం ఫుల్ సిలబస్‌పై ఒక మోడల్ టెస్ట్ ప్రాక్టీస్ చేయాలి.
- నెగెటివ్ మార్కులు రాకుండా జాగ్రత్త పడాలి. టైమ్ మేనేజ్‌మెంట్ ముఖ్యం. ర్యాండమ్ వీడియోలు చూసి టైమ్ వృథా చేసుకోవద్దు.
- ప్రిపరేషన్ మొదటి రోజు నుంచి మార్కులు అని కాకుండా సబ్జెక్టుపై దృష్టి పెట్టడం మంచిది.
- సీటు తెచ్చుకోవడం ఎంత మాత్రం మేజిక్ లేదంటే లక్ కాదని విద్యార్థులు గ్రహించాలి. ఎంతో కృషి ఉంటేనే అనుకున్న సీటు లభిస్తుందని తెలుసుకోవాలి.

రెండు రకాలు

- మొదటిది కాన్సెప్ట్‌ను అర్థం చేసుకోవడం. అందుకు ఎన్‌సీఈఆర్‌టి పుస్తకాలతో సొంత నోట్స్‌ను రూపొందించుకోవాలి.
- కాన్సెప్ట్‌ను నేర్చుకునేందుకు థియరీ ఓరియెంటెడ్ మెటీరియల్ చాలు. రేఖా చిత్రాలు, చార్టులు, టేబుల్స్‌తో కాన్సెప్ట్‌ను అర్థం చేసుకోవాలి.
- ప్రతి చాప్టర్‌పై ఒకట్రెండు పేజీల మేర షార్ట్ నోట్స్‌ను తయారు చేసుకోవాలి.
- కాన్సెప్టును గుర్తుంచుకోవడంలో విజువలైజేషన్ టెక్నిక్స్, టిప్స్ సహాయపడతాయి.
- ఫార్ములా లేదా చార్టులను గుర్తుంచుకోవడంలో న్యూమానిక్స్(జ్ఞప్తికి తెచ్చుకోవడం) కీలకం. ఉదాహరణకు ఇఎండబ్ల్యు చాప్టర్‌లో ఎప్పుడూ ఒక ప్రశ్న వస్తుంది. చాలా సార్లు ఈ ప్రశ్న ఇఎండబ్ల్యుకు సంబంధించిన వేవ్‌లెంథ్/ ఫ్రీక్వెన్సీ శక్తి ఆర్డర్‌పైన ఉంటుంది. ఉదాహరణకు - రేడియో వేవ్స్ - మైక్రో వేవ్స్ - ఇన్‌ఫ్రారెడ్ రేస్ - విజిబుల్ రేస్ - అల్ట్రావయలెట్ రేస్ - ఎక్స్ రేస్ - గామా(ఆర్) రేస్ - కాస్మిక్ రేస్

దీనిని గుర్తుంచుకునేందుకు.... రెడ్ మార్షియన్స్ ఇన్వేడెడ్ వీనస్ యూజింగ్ ఎక్స్‌రే గన్ లేదా మా ఇంటికి వచ్చి ఉండు ఇష్టం లేకపోతే రాకు అన్న పద్ధతి ఉపయోగించాలి.

- ఇదే విధంగా రేడియో యాక్టివ్ సిరీస్ ఆర్డర్‌ను గుర్తుంచుకోవచ్చు. థోరియం సిరీస్(4ఎన్), నెప్ట్యూనియమ్ సిరీస్(4ఎన్+1), యురేనియమ్ సిరీస్(4ఎన్+2), యాక్టీనియం సిరీస్(4ఎన్+3). దీని కోసం సినిమా రంగం ఆంధ్రలోకి ఎలా వచ్చిందో చెబితే సరిపోతుంది. తమిళనాడు(టిఎన్) ఉత్తర ఆంధ్ర(యుఎ) - రివర్స్‌లో అంటే - ఎయుఎన్‌టి అని గుర్తుంచుకోవచ్చు.
- రెండోది ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్. ప్రాబ్లెమ్‌ను పూర్తిగా చదవాలి. దానికి సంబంధించిన ఫార్ములా ఉపయోగించాలి. రోజుకు ఒకటి రెండు గంటలు న్యూమరికల్స్ ప్రాక్టీస్ చేయాలి. గడచిన అయిదేళ్ళ ప్రశ్నపత్రాలను సాల్వ్ చేస్తే సంపూర్ణ అవగాహన కలిగించుకోవచ్చు.

డాక్టర్ కిషన్‌రావ్ టంకశాల,
బన్సాల్ క్లాసెస్, హిమయతనగర్, హైదరాబాద్

జాబ్ కార్నర్

బీడీఎల్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీలు

హైదరాబాద్‌లోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్(బీడీఎల్) 80 మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఎలక్ట్రికల్, కంప్యూటర్ సైన్స్, మెటలర్జీ, కెమికల్, సివిల్, ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్స్
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగాలో 55 నుంచి 60 శాతం మార్కులతో డిగ్రీ/ పీజీ - డిప్లొమా, సీఏ/ ఐసీడబ్ల్యుఏ పాసై ఉండాలి.
ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు: డిసెంబర్ 3 నుంచి 29 వరకు
వెబ్‌సైట్: https://bdl-india.in

भारत डायनामिक्स लिमिटेड
BHARAT DYNAMICS LIMITED

అప్రెంటిస్‌షిప్
బీడీఎల్ - కంచన్‌బాగ్ యూనిట్‌లో 156 ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ఖాళీలు ఉన్నాయి.
ట్రేడ్‌లు: ఫిట్టర్ 70, ఎలక్ట్రీషియన్ 10, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ 30, మెషినిస్ట్ 15, మెషినిస్ట్ గ్రైండర్ 2, మెకానికల్ డీజిల్ 5, మెకానిక్ ఆర్ అండ్ ఏసీ 5, టర్నర్ 15, వెల్డర్ 4
అర్హత: టెన్త్‌తో పాటు సంబంధిత ట్రేడ్‌లో అభ్యర్థి ఉత్తీర్ణులై ఉండాలి.
వయస్సు: డిసెంబర్ 8 నాటికి వయస్సు 14-30 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి.
ఎంపిక: విద్యార్హతలు, రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా
దరఖాస్తు: అప్రెంటిస్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్‌కు డిసెంబర్ 8(హార్డ్ కాపీలు పంపేందుకు డిసెంబర్ 12)
వెబ్‌సైట్: www.apprenticeshipindia.gov.in

బ్యాంక్ ఆఫ్ బరోడాలో మేనేజర్లు

బ్యాంక్ ఆఫ్ బరోడా 82 మేనేజర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది
పోస్టులు: జోనల్ రిసీవబుల్ మేనేజర్ 13, రీజినల్ రిసీవబుల్ మేనేజర్ 13, ఏరియా రిసీవబుల్ మేనేజర్ 49, కంప్లయన్స్ మేనేజర్ 1, కంప్లయింట్ మేనేజర్ 1, ప్రాసెస్ మేనేజర్ 1, వెండర్ మేనేజర్ 1, ఫ్లోర్ మేనేజర్ 3
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిప్లొమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి
ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా
ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఆఖరు తేదీ: డిసెంబర్ 9
వెబ్‌సైట్: www.bankofbaroda.bank.in

దిక్సూచి

మ్యాట్

దేశంలోని బిజినెస్ స్కూళ్లలో ప్రవేశానికి ఉద్దేశించిన పరీక్షల్లో మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ఒకటి. ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఏఐఎంఏ) దీన్ని ఏటా నాలుగుసార్లు నిర్వహిస్తుంది. ప్రస్తుతం డిసెంబర్‌లో నిర్వహించే పరీక్షకు ప్రకటన ఇచ్చింది. డిగ్రీ ఉత్తీర్ణులకు తోడు కోర్సు చివరి ఏడాది చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.


- పేపర్ బేస్డ్ టెస్ట్(పీబీటీ), కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) అలాగే పీబీటీ+సీబీటీగా అంటే మూడు రకాలుగా ఈ టెస్టును నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాల్లోని కాలేజీలకు తోడు దేశవ్యాప్తంగా ఆరువందలకు పైగా సంస్థల్లో ప్రవేశానికి ఈ స్కోర్ ఉపయోగపడుతుంది. అలాగే ఇందులో సాధించిన స్కోర్ ఏడాది పాటు చెల్లుతుంది.
- రెండు గంటల వ్యవధికలిగిన ఈ పరీక్షలో అయిదు విభాగాల నుంచి 150 ప్రశ్నలు అడుగుతారు. లాంగ్వేజ్ కాంప్రహెన్షన్, ఇంటెలిజెన్స్ అండ్ క్రిటికల్ రీజనింగ్, మేథమెటికల్ స్కిల్స్, డేటా అనాలిసిస్ అండ్ సఫిసియెన్సీ, ఎకనామిక్ అండ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ అంశాల్లో ప్రశ్నలు ఉంటాయి. సమాధానాన్ని కరెక్ట్‌గా గుర్తిస్తే ఒక మార్కు ఇస్తారు. తప్పుగా గుర్తిస్తే పావు మార్కు తగ్గిస్తారు. వెబ్‌సైట్‌లో మాదిరి ప్రశ్నలు ఉన్నాయి. ఇటు క్యాట్, అటు ఐసెట్‌కు మధ్యస్థంగా మ్యాట్ ఉంటుంది.
- **పీబీటీ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ:** డిసెంబర్ 7
- **సీబీటీ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ:** డిసెంబర్ 15
- **పేపర్ ఆధారిత పరీక్ష తేదీ:** డిసెంబర్ 13
- **కంప్యూటర్ ఆధారిత పరీక్ష:** డిసెంబర్ 21
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** పేపర్ ఆధారిత - హైదరాబాద్, విశాఖపట్టణం; కంప్యూటర్ ఆధారిత - హైదరాబాద్, విజయవాడ
- **వెబ్‌సైట్:** https://mat.aima.in



మేనేజ్‌లో పీజీ డిప్లొమా

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్) 2026-28 విద్యాసంవత్సరానికి సంబంధించి పీజీడీఎం(అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. అగ్రికల్చర్ సంబంధ కోర్సులో డిగ్రీ ఉత్తీర్ణులు ఈ కోర్సు చేసేందుకు అర్హులు. 2025 క్యాట్ స్కోర్, గ్రూప్ డిస్కషన్, ఎస్సే రైటింగ్, అకడమిక్ రికార్డ్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వచ్చే ఏడాది ఫిబ్రవరి 10లోగా దరఖాస్తు చేసుకోవాలి.
వెబ్‌సైట్: www.manage.gov.in/ABMAdmissions/appln.pdf

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★



దుల్కర్ కొత్త సినిమా


మలయాళ కథానాయకుడు దుల్కర్ సల్మాన్ 'ఐ యామ్ గేమ్' అనే కొత్త సినిమాతో అలరించబోతున్నారు. నహాస్ హిదాయత్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రాన్ని దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ నిర్మిస్తున్నారు. మేకర్స్ ఆదివారం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని విడుదల చేశారు. నైట్ క్లబ్, క్యాసినో బ్యాక్‌డ్రాప్‌లో స్టయిలిష్ సూట్ వేసుకున్న దుల్కర్ రక్తం తడిసిన చేతితో గన్ పట్టుకుని ఇంటెన్స్ లుక్‌లో కనిపించడం అదిరిపోయింది. మిస్కిన్, ఆంటోని వర్గీస్, సంయుక్త విశ్వనాథన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

మాస్ సాంగ్‌కు చిరు.. వెంకీ స్టెప్స్



చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' షూటింగ్ శరవేగంగా సాగుతోంది. హీరో వెంకటేశ్ ఈ చిత్రంలో ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా గురించి ఓ ఆసక్తికరమైన అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ అగ్రహీరోలిద్దరూ సినిమాలో ఓ గీతానికి కాలు కదపనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఓ అదిరిపోయే మాస్ గీతాన్ని భారీ సెట్ వేసి షూట్ చేస్తున్నారు. దాదాపు 500 మంది డ్యాన్సర్లతో కలర్‌ఫుల్‌గా ఈ పాటను చిత్రీకరిస్తున్నారు. విజయ్ పోలకి ఈ పాటకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ మాస్ గీతం వచ్చే ఏడాది విడుదలయ్యే ఉత్తమ పాటల్లో ఒకటిగా నిలిచిపోతుంది, వీరిద్దరి ఎనర్జీ, స్టైల్ ప్రేక్షకులకు అద్భుతమైన వినోదం అందించనుందని మేకర్స్ చెప్పారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం విడుదల కానుంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్‌మెంట్స్ బేనర్‌పై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. ఈ చిత్రానికి ఎడిటర్: తిమ్మరాజు, సినిమాటోగ్రఫీ: సమీర్ రెడ్డి, సంగీతం: భీమ్స్ సిసిరోలియో.





ప్రతి ఏటా సంక్రాంతి వస్తుందంటే చాలు, సినిమా ప్రేమికులకు పండగే. కానీ ఈ సారి డిసెంబర్ మాత్రం మామూలుగా లేదు. బాక్సాఫీసు రికార్డులు బద్దలుకొట్టేందుకు పాన్ ఇండియా స్టార్ల నుంచి హాలీవుడ్ దిగ్గజాల వరకూ అందరూ క్యూ కట్టారు. నందమూరి బాలకృష్ణ 'అఖండ 2' గర్జనతో మొదలై, జేమ్స్ కామెరాన్ సృష్టించబోయే విజువల్ వండర్ వరకూ... ఈ ఏడాది ముగింపు బాక్సాఫీసు దగ్గర వేడి పుట్టించనుంది.

మొదటి వారమే మాస్ జాతర

డిసెంబర్ నెల ఆరంభమే అదిరిపోయే రేంజ్‌లో ఉండబోతోంది. 'అఖండ'లో అఘోరాగా విశ్వరూపం చూపారు బాలకృష్ణ. ఆ చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కిన

అఖండ నుంచి అవతార్ వరకూ...

● డిసెంబర్‌లో బాక్సాఫీస్ వార్

'అఖండ 2' డిసెంబర్ 5న థియేటర్లలో విడుదలకు దిగుతోంది. అదే రోజు బాలీవుడ్ హీరో రణ్‌వీర్‌సింగ్ 'ధురంధర్', మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి నటించిన 'కలంకావల్' చిత్రాలు విడుదలవుతున్నాయి.

- రెండో వారంలో 'అన్నగారు వస్తారు' అంటూ కార్తీ సందడి చేయనున్నారు. దీంతోపాటు 'మోగ్లీ, సైక్ సిద్ధార్థ' చిత్రాలు కూడా డిసెంబర్ 12నే విడుదలవుతున్నాయి.
- ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేమికులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న తేదీ డిసెంబర్ 19. జేమ్స్ కామెరాన్ తెరకెక్కించిన దృశ్యకావ్యం 'అవతార్ 3' వెండితెరపై అద్భుతాలు సృష్టించేందుకు సిద్ధంగా ఉంది. దీనికి ఒక రోజు ముందు ప్రదీప్ రంగనాథన్ నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చిత్రం విడుదలవుతోంది.

క్రిస్మస్ కిటకిట: సంక్రాంతిని తలపించేలా క్రిస్మస్ రోజునా బాక్సాఫీసు దగ్గర పలు చిత్రాలు వరుస కడుతున్నాయి. డిసెంబర్ 25న ఏకంగా ఏడు సినిమాలు విడుదలవుతున్నాయి. మోహన్‌లాల్ 'వృషభ, హాలీవుడ్ మూవీ 'అనకొండ, గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన యూత్‌ఫుల్ డ్రామా 'యుఫోరియా', రోషన్ మేకా హీరోగా నటించిన క్రీడా నేపథ్య చిత్రం 'ఛాంపియన్'తో పాటు 'శంభల, దండోరా, పతంగ్' చిత్రాలు ఒకే రోజు ప్రేక్షకుల ముందుకొస్తున్నాయి. డిసెంబర్ బరిలో నిలిచిన చిత్రాలు డజనుకు పైగానే ఉన్నాయి. మరి వీటిలో ఎన్ని చిత్రాలను విజయం వరిస్తుందో వేచి చూడాలి.

లెజెండ్‌తో నటించడం నా అదృష్టం

హర్షాలి మల్హోత్రా



'బాలకృష్ణ గారి లాంటి లెజండరీ యాక్టర్‌తో కలసి నటించడం నిజంగా నా అదృష్టం. సెట్‌లో ఆయన చిత్ర బృందంతో సరదాగా ఉన్నారు. తెలుగు సినిమాకు కొత్త వ్యక్తిని అయిన నన్ను ఎంతో ప్రోత్సహించారు. బాలకృష్ణగారు వెరీ ఎనర్జిటిక్, అన్‌స్టాపబుల్' అని అన్నారు నటి హర్షాలి మల్హోత్రా. నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను తెరకెక్కించిన 'అఖండ 2: తాండవం'లో ఆమె కీలక పాత్ర పోషించారు. తేజస్విని నందమూరి సమర్పణలో 14 రీల్స్ బేనర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించారు. ఈనెల 5న విడుదలవుతున్న సందర్భంగా హర్షాలి మీడియాతో మాట్లాడారు.

- దాదాపు పదేళ్ల తర్వాత మళ్లీ తెరముందుకు వస్తున్నందుకు ఆనందంగా ఉంది. 'బంజరంగీ భాయిజాన్' చిత్రం తర్వాత కొంత గ్యాప్ వచ్చింది. ఈ సమయంలో చదువుపై దృష్టి పెట్టాను. అలాగే కథక్ నృత్యం కూడా నేర్చుకున్నాను. ఒక మంచి పాత్ర కోసం ఎదురు చూస్తున్నప్పుడు 'అఖండ 2'లో అవకాశం వచ్చింది.
- ఈ చిత్రంలో నేను జననీ అనే పాత్రలో కనిపిస్తాను. జననీ జీవితం ప్రమాదంలో పడినప్పుడల్లా అఖండ వచ్చి రక్షిస్తాడు. ఈ సినిమాలో నేను కొన్ని యాక్షన్ స్టంట్స్ కూడా చేశాను.
- డైరెక్టర్ బోయపాటి గారు 'నువ్వు తప్పకుండా చేయగలవు' అని ఎంతో ప్రోత్సహించేవారు. సన్నివేశం పూర్తయిన తర్వాత 'అద్భుతంగా చేశావ'ని అభినందించేవారు. నాకు సంజయ్ లీలా బన్సాలీ గారి సినిమాలో నటించాలని ఉంది. ఆయన హీరోయిన్లని చూపించే విధానం అద్భుతంగా ఉంటుంది.

కన్నడ హాస్యనటుడు ఉమేశ్ కన్నుమూత



ప్రముఖ కన్నడ హాస్యనటుడు ఉమేశ్ (80) ఆదివారం ఉదయం బెంగళూరులో కన్నుమూశారు. కొన్నాళ్లుగా ఆయన లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. సీఎం సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కన్నడ సాంస్కృతిక శాఖ మంత్రి శివరాజ్ తంగడిగతోపాటు పలువురు అభిమానులు, సినీ నటులు పెద్దఎత్తున తరలివచ్చి నివాళులు అర్పించారు. ఉమేశ్ 1945 ఏప్రిల్ 22న మైసూరులో జన్మించారు. బాల్యంలోనే ఉమేశ్ పలు సినిమాల్లో నటించారు. కే హిరణ్ణయ్య మిత్రమండలిలో చేరాక పలు నాటకాల్లో భిన్నమైన పాత్రలను పోషించారు. 350 సినిమాలకుపైగా నటించారు. ఆయనకు భార్య ఉష, కుమార్తె ఉన్నారు. ఆదివారం సాయంత్రం బనశంకరి స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

బెంగళూరు (ఆంధ్రజ్యోతి)

సందేశాత్మక చిత్రంతో

ప్రస్తుత భారతదేశ, సామాజిక, రాజకీయ ఇతివృత్తంతో ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు నిర్మాత అతీకూర్ రెహమాన్ తెలిపారు. నూతన నటీనటులతో రూపొందుతున్న ఈ చిత్రం వివరాలను ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన వివరించారు. 'టాలీవుడ్‌లో ఆర్‌ఎక్స్ ఫ్లోర్ మూవీస్ అనే కొత్త బేనర్‌ను ఏర్పాటు చేశాం. వినోద ప్రధానమైన చిత్రాలతో పాటు పలు సామాజిక సమస్యలపై సందేశాత్మకంగా ఉండే చిత్రాలను నిర్మిస్తాం. ఈ నెల్లోనే సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్తాం' అని తెలిపారు.



చెత్త సినిమాలకు అత్యున్నత పురస్కారాలా?

అదూర్ గోపాలకృష్ణన్



ప్రముఖ మలయాళ సినీ దర్శకుడు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత అదూర్ గోపాలకృష్ణన్ జాతీయ చలనచిత్ర అవార్డుల ఎంపికపై తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత కొంతకాలంగా చెత్త సినిమాలకు అత్యున్నత పురస్కారాలు దక్కుతున్నాయని ఆరోపించారు. దీనిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నాసిరకం చిత్రాల ఎంపికకు జ్యూరీ అసమర్థతే ప్రధానకారణం అని ఆరోపిస్తూ, అర్హత కలిగిన జ్యూరీ ఉంటేనే సరైన చిత్రాలకు గౌరవం దక్కుతుందని స్పష్టం చేశారు. నాణ్యమైన సినిమాలను గుర్తించి, ప్రోత్సహించడమే జాతీయ అవార్డుల ఏర్పాటు వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశమనీ, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయ నిర్ణేతల ప్రమాణాలు తక్కువగా ఉంటే, వారి గుర్తింపు కోసం నాసిరకం చిత్రాలనే పురస్కారాలకు ఎంపిక చేస్తారని ఎద్దేవా చేశారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే జాతీయ పురస్కారాలను ఇవ్వడం మానుకుంటే మంచిదని గోపాలకృష్ణన్ అభిప్రాయపడ్డారు 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో మలయాళ చిత్రం 'ది కేరళ స్టోరీ' కి అవార్డులు రావడంపై గోపాలకృష్ణన్ కొన్నాళ్లుగా పరోక్షంగా విమర్శలు చేస్తున్నారు.

'సహకుటుంబానాం' నా స్నేహితుడు విక్రమ్ చేయాలనుకున్న సినిమా. కానీ ఆయన చనిపోవడంతో ఆ కథ లైన్‌ను తీసుకుని ఉదయ్ చేశాడని తెలిసి ఎంతో సంతోషించా. ఈ చిత్రం సుకుమార్ గారి ఆలోచనలాగా ఉంటుంది. అందర్నీ ఆకట్టుకుంటుంది' అని దర్శకుడు బుచ్చిబాబు సానా అన్నారు. రామ్‌కిరణ్, మేఘా ఆకాశ్ జంటగా ఉదయ్ శర్మ



సుకుమార్ చిత్రంలా ఉంటుంది

తెరకెక్కించిన చిత్రం 'సహకుటుంబానాం'. హెచ్.మహదేవ్ గౌడ్ నిర్మించారు. ఈ చిత్రం ట్రైలర్‌ను బుచ్చిబాబు సానా విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 'ఇటువంటి కథను నా 48 ఏళ్ల కెరీర్‌లో ఎప్పుడూ వినలేదు. చాలా ప్రత్యేకంగా ఉండబోతోంది' అని చెప్పారు. రామ్‌కిరణ్ మాట్లాడుతూ 'అందరి అంచనాలను అందుకునేలా ఈ సినిమా ఉంటుంది. కచ్చితంగా విజయం సాధిస్తుంది' అని తెలిపారు.

నాగార్జున కొండపై పర్యాటకుల సందడి

విజయపురిసౌత్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండపై ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. లాంచీ స్టేషన్ నుంచి నాగార్జున కొండకు వెళ్లిన పర్యాటకులు పైన మ్యూజియంలోని బుద్ధుని ప్రతిమలు, 9 అడుగుల బుద్ధుని పాలరాత్రి విగ్రహాన్ని వీక్షించారు. పచ్చని కొండల నడుమ ఉన్న అనుపులోని యాంపి థియేటర్, అశ్వమేధ యజ్ఞశాల, స్నానాల ఘాట్, బోధి వృక్షం, రంగనాథస్వామి ఆలయాన్ని తిలకించారు. లాంచీల ద్వారా రూ. 1.20 లక్షల ఆదాయం సమకూరినట్లు యూనిట్ మేనేజర్ మస్తాన్‌బాబు తెలిపారు.

సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం

నాగార్జున సాగర్ జలాశయం నీటిమట్టం ఆదివారం నాటికి 580.60 అడుగులు ఉంది. ఇది 284.74 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 8,023, ఎడమ కాలువ ద్వారా 4,034, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, మొత్తం ఔట్‌ఫ్లో 13,857 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ఇన్‌ఫ్లో 13,857 క్యూసెక్కులుగా ఉంది.

పులిచింతలలో..

అచ్చంపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో ఆదివారం 43.35 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 600 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతోంది. లీకుల ద్వారా 400 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతోంది. పవర్ జనరేషన్‌ను, గేట్లను పూర్తిగా మూసి వేశారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): దిత్వా తుఫాన్ కారణంగా తీర ప్రాంతంలో అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు జారీచేశారు. తీరంలో నూర్పిడి వరి పంటను తక్షణమే వ్యవసాయ శాఖాధికారులు గుర్తించి.. ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్ల పక్కన పొలాల్లో ఆరబెట్టుకున్న ధాన్యాన్ని త్వరితగతిన గోడౌన్‌లకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా రైతులకు నష్టం జరగకుండా వ్యవసాయశాఖాధికారులు ఎప్పకటిప్పడు సూచనలు ఇవ్వాలని సూచించారు. మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లొద్దని మంత్రి సూచించారు. వాతావరణ శాఖ తుపాను హెచ్చరికల నేపథ్యంలో.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

రైతుల్లో.. దిత్వా దడ

(5వ పేజీ తరువాయి)

హడావుడి. పంట రక్షణకు ఒకవైపు హార్వెస్టింగ్ యంత్రాలతో పాటు కూలీల కొరత రైతులను వెంటాడుతోంది. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం లోగిళ్లకు చేరే సమయంలో వర్షాలతో రైతులు దారుణంగా నష్టపోయే ప్రమాదం పొంచి ఉంది. వర్షాలు కురిస్తే పొలాల్లోనే ధాన్యం తడిచి ముద్దయ్యే ప్రమాదకర పరిస్థితులు నెలకొనడంతో అన్నదాతలు ఆవేదనకు లోనవుతున్నారు. మొంథా తుఫాన్‌తో ఇప్పటికే చాలావరకు నష్టపోయిన రైతులను దిత్వా అరకొర ఉన్న పంటలను కూడా ఊడ్చేస్తుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. పల్నాడు జిల్లాలో ధాన్యంతో పాటు పత్తి పంట దెబ్బతినే అవకాశం ఉంది. ఇక బాపట్ల, గుంటూరు జిల్లాల్లో వేలాది ఎకరాల్లో వరి నూర్పిళ్లు జరుగుతున్నాయి. రైతులు ధాన్యాన్ని కల్లాల్లో.. రోడ్లపై ఆరబెట్టారు. ప్రస్తుతానికి వర్షాలకు తడవకుండా ధాన్యంపై పట్టలు కప్పుతున్నారు. భారీ వర్షం పడితే చేతికి అందివచ్చిన ధాన్యం నీటి పాలయ్యే ప్రమాదం ఉంది. కాగా మంత్రులు, కలెక్టర్లు ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తూ రైతుల కోసం నిబంధనలను సడలించుకుంటూ ఆదేశాలు జారీ చేస్తున్నా, కింది స్థాయి సిబ్బంది, మిల్లర్ల మాయాజాలంతో కష్టాలు తప్పటంలేదు. ఇదిలా ఉంటే గోతాలకూ కష్టం ఏర్పడింది. 6.5 లక్షలకు పైగా గోతాల అవసరం ఉంటే, అవసరానికి తగ్గ గోతాలూ అందుబాటులో లేని పరిస్థితి. దీంతో ఆరబెట్టిన ధాన్యం తేమ శాతం తగ్గినా తరలించేందుకు రైతులు అవస్థలు పడాల్సి వచ్చింది.



ఉద్యోగావకాశాలు

➾ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు Computer Operatorగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము : 12000/- నుండి 15,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు : Any Degree, 55 WPM Typing Speed, M.S. Office Skils, వయస్సు : 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 89784 80429.
SPA-6295

➾ TATA కంపెనీ లో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్ లీడర్స్ కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. సంప్ర|| 94908 66938.
AJG-239731

➾ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్, క్లాసు ఇన్‌ఛార్జీస్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము : 14000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు : ఇంటర్ నుండి పి.జి. వరకు ఉండవలెను. వయస్సు : 22 సంవత్సరముల నుండి 45 సంవత్సరముల వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయిన ఉండాలి. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 89784 80429.
SPA-6292

➾ వంట మాస్టర్లు భార్య భర్తలు వెంటనే కావలెను. వసతి + సౌకర్యం కలదు. వరంగల్ సిటీలోని ప్రైవేట్ మెడికల్ కాలేజీలో వంట చేయుటకు. సం||ప్ర|| 9390809999, 9849235255.
AJW-6665

➾ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జీస్, వార్డెన్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతము : 10,000/- నుండి 14,000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజనము వసతి కల్పించబడును). విద్యా అర్హతలు : ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు : 22 సంవత్సరాలపైన ఉండవలెను. వివరముల కొరకు సంప్రదించగలరు ఫోన్ నెంబర్ : 89784 80435.
SPA-6289

స్థలం అమ్మకము

➾ ఒక సెంట్ కేవలం 81,000/- మాత్రమే (అంటే ఒక గజం 1700/-) 30 ఫీట్ రోడ్స్, ఎంట్రన్స్ ఆర్చ్ మరెన్నో సౌకర్యాలు కలవు. మార్కెటింగ్ చేసుకునే అవకాశం కలదు. Contact: 8309367895.
AJG-0267424


FLAT FOR SALE

➾ గుంటూరు, గుజ్జనగుండ్ల పెద్ద పలకలూరు రోడ్డు కోటంటు ఆఫీసు, Opp. రోడ్డులో సాయి కృష్ణపురి, 3వలైన్‌లో శ్రీ సాయి కృష్ణ అర్కేడ్‌లో 3BHK ఇండిపెండెంట్ ఫ్లాట్స్ మొత్తం 5.2313Sft తూర్పు ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ అమ్మబడును. ఫోన్ : 9849470552.
RK-318

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ|| 10:00 గం||ల నుండి
సా|| 06:00 గం||ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న **ఆంధ్రజ్యోతి**కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 91103 23914
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 97048 67908
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

టీడీపీతోనే కురుబలకు మేలు

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

గుంటూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీతోనే కురుబ సామాజికవర్గానికి మేలు జరుగుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విద్యతో కురుబలు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు సాధించవచ్చని స్పష్టం చేశారు. ఆదివారం నగర శివారులోని బుడంపాడు బైపాసు వద్ద కురుబ సామాజిక జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. టీడీపీతోనే బీసీలకు అన్ని విధాల మేలు జరుగుతోందని చెప్పారు. పార్టీని స్థాపించిన తొలి నాళ్లలో ఎన్టీఆర్ కురుబలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించారన్నారు. తన తండ్రి, మాజీ మంత్రి ఎస్ రామచంద్రారెడ్డిని రాజకీయంగా ఎంతో ప్రోత్సహించారన్నారు. ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు రాజకీయ ప్రోద్బలంతో తన తండ్రి 14 శాఖలకు మంత్రిగా పని చేశారన్నారు. ఆనాటి నుంచి కురుబలకు టీడీపీ రాజకీయ అండదండలు అందిస్తూ వస్తోందన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కురుబలు తమ బిడ్డలతో ఉన్నత చదువులు చదివించాలన్నారు. అంతకుముందు నగరంలోని జిన్నా టవర్ నుంచి బుడంపాడు బైపాసు రోడ్డు వరకు జరిగిన ర్యాలీలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఓపెన్ టాప్ వాహనంలో అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మార్గమధ్యలో సర్కిల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అక్కడి నుంచి పాదయాత్రగా సభా వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితను భారీ గజమాలతో కురుబ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. గుంటూరు జిల్లా కురుబ సామాజిక నూతన జిల్లా కమిటీ అధ్యక్షుడు మర్రి సత్యనారాయణ, ఇతర సభ్యులను మంత్రి సవిత అభినందించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన విమలక్క బృందం ఆలపించిన గీతాలు ఆహూతులను చైతన్యపరిచాయి. ఈ కార్యక్రమంలో గుంటూరు-1 ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ దేవంద్రప్ప, కురుబ సామాజిక వర్గ ప్రతినిధులు తట్టి అర్జునరావు, సూర్యనారాయణ మాస్టారు, కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు, పి.లక్ష్మి, బి.యాదగిరి, దన్నే అశోక్ కుమార్ పాల్గొన్నారు.



గుంటూరు జిల్లా నూతన కురుబ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అట్టహాసంగా ధూళిపాళ్ళ ఇంట నిశ్చితార్థ వేడుక

పొన్నూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ చిన్న కుమార్తె నాగసాయి వైదీప్తి, రామ్‌ల నిశ్చితార్థ వేడుక ఆదివారం అట్టహాసంగా జరిగింది. పట్టణంలోని పరందామయ్య కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ వేడుకకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్ రెడ్డి, పార్థసారథి, కొల్లు రవీంద్ర.. మాజీ మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, కన్నా లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, నక్కా ఆనందబాబు, టీడీపీ నాయకులు మన్నవ మోహన్ కృష్ణ, వర్ల రామయ్య, మాకినేని పెద్ద రత్తయ్య, రావి వెంకటరమణ తదితర నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కాబోయే వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితర ప్రముఖులు ఈ వేడుకకు హాజరయ్యారు.



కాబోయే వధూవరులను అభినందిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని తదితరులు

నకిలీ నోట్ల ఆశ చూపి..రూ.8లక్షలతో పరార్

కారంపూడి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నకిలీ నోట్ల ఆశ చూపి అసలు నోట్లతో మోసగాళ్లు పరారైన ఘటన మండలంలోని చిన్నగార్లపాడు వద్ద ఆదివారం చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా త్రిపురాంతకంకు చెందిన బారగాడి నాగేశ్వరరావు, అతని బంధువు సతీష్‌కు పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం చౌటపాపాయిపాలేనికి చెందిన దేరంగుల రమేష్‌తో పరిచయం ఏర్పడింది. రూపాయికి.. మూడు రూపాయల దొంగనోట్లు ఇస్తానని నాగేశ్వరరావుతో రమేష్ నమ్మబలికాడు. వీరికి మధ్యవర్తిగా సతీష్ వ్యవహరించాడు. రూ.8 లక్షలకు.. రూ. 24 లక్షల నకిలీ నోట్లు ఇచ్చేందుకు వీరి మధ్య బేరం కుదిరింది. దీంతో నాగేశ్వరరావు, సతీష్‌లు ఆదివారం నగదుతో పిడుగురాళ్లకు చేరుకున్నారు. నకిలీ నోట్లను నిర్మానుష్య ప్రదేశంలో ఇస్తామని చెప్పి కారంపూడి మండలం చినగార్లపాడు సరిహద్దుకు వీరు ద్విచక్ర వాహనాలపై చేరుకున్నారు. కాగా అప్పటికే రమేష్‌తో ముత్తు, సుబ్బారావు, బత్తుల వేణు, నరేంద్ర అనే వ్యక్తులు జతకలిశారు. వీరు నాగేశ్వరరావు, సతీష్‌లను మాటల్లో పెట్టి వారి ద్విచక్ర వాహనంలో గాలి తీశారు. అనంతరం నాగేశ్వరరావు వద్ద ఉన్న రూ. 8 లక్షల బ్యాగును లాక్కొని అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో నాగేశ్వరరావు కారంపూడి పోలీసులను ఆశ్రయించాడు. ఎస్ఐ వాసు కేసు నమోదు చేసి.. మధ్యవర్తిగా వ్యవహరించిన సతీష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రత్యేక బృందంతో నిందితుల కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

● ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ రాకేష్

మాచర్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు 58 అడుగుల కాంస్య విగ్రహం, స్మృతివనం కోసం కూటమి ప్రభుత్వం రాజధాని ప్రాంతంలో 6.58 ఎకరాలు కేటాయించిందని, విగ్రహ నిర్మాణానికి ప్రతి ఆర్యవైశ్యులు తోడ్పాటు అందించాలని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ కోరారు. ఆదివారం స్థానిక శ్రీకోదండ రామాలయంలో నిర్వహించిన ఆర్యవైశ్యులు ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్‌కు ఇచ్చే ప్రతి రూపాయి ఆర్యవైశ్యుల వైద్య, విద్య తదితర అవసరాలకు ఉపయోగిస్తామన్నారు. ఐకమత్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. మార్చి 16న విగ్రహ ఆవిష్కరణ ఉంటుందన్నారు. అలాగే వాసవీ అమ్మవారి జన్మస్థలమైన పెనుగొండను వాసవీ పెనుగొండగా పేరు మార్పును ప్రభుత్వం ప్రకటించబోతుందన్నారు. ఈ సమావేశంలో వాసవీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కంభంపాటి అనిల్‌కుమార్, అత్తులూరి సుబ్బారావు, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, పోలూరి నరసింహారావు, నూరె యలమంద, కంభంపాటి చంటి, భవనాసి వెంకటేశ్వర్లు, రమేష్, కొత్తమాసు వెంకట బ్రహ్మారావు, రంగా సత్యనారాయణ, లక్ష్మీ ప్రమీల, మేడం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాకేష్

కళాదర్బార్ సేవలు ప్రశంసనీయం

● రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి సీఎం కృషి ● ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





సినీ నిర్మాత కాట్రగడ్డ ప్రసాదుకు , నటుడు సుమన్‌కు ఐకాన్ అవార్డు ప్రదానం చేస్తున్న చీఫ్ విప్ జీవీ, ఎమ్మెల్యే నసీర్ తదితరులు

గుంటూరు(తూర్పు), నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఐదు దశాబ్దాలుగా నిరంతరంగా కళామతల్లికి సేవలందిస్తున్న కళాదర్బార్ సేవలు ప్రశంసనీయమని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కొనియాడారు. గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆదివారం జరిగిన కళాదర్బార్ స్వర్ణోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేస్తూ.. సుదీర్ఘ కాలం కళారంగానికి సేవలను అందిస్తున్న సంస్థ వ్యవస్థాపకుడు పొత్తూరి రంగారావు అభినందనీయులన్నారు. సినీ పెద్దలతో చర్చించి ఏపీలో సినీ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. నంది అవార్డులను అందించేందుకు ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్ మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించడంతో పాటు కళాదర్బార్ ఆధ్వర్యంలో మహానటి సావిత్రి, ఘంటసాల విగ్రహాలను ప్రతిష్ట చేసిందని గుర్తుచేసుకున్నారు. పొత్తూరి రంగారావు మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక వేత్త మాదల రత్నగిరిబాబు, టీడీపీ స్టేట్ స్పోక్స్ పర్సన్ జీవీ రామకృష్ణ ప్రసాదు తదితరులు పాల్గొని కళాదర్బార్ సేవలను కొనియాడారు. అనంతరం ప్రముఖ నిర్మాత కాట్రగడ్డ ప్రసాదు, సినీ హీరోలు సుమన్, నరేష్, కళాకారులు రవిబాబు, సమీర్, గాయకులు సురేఖ మూర్తి, రామచారి, విజయలక్ష్మిలకు అతిథులు గోల్డెన్ ఐకాన్ అవార్డు అచీవర్స్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, ఎమ్మెల్యే నసీర్, టీడీపీ స్టేట్ స్పోక్ పర్సన్ జీవి రామకృష్ణ ప్రసాదులకు ది ప్రైడ్ ఆఫ్ ఆంధ్రా ఐకాన్ అచీవర్స్ పురస్కారాలను ప్రదానం చేశారు. తొలుత ఏర్పాటు చేసిన సంగీత విభావరి ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మేకల రవీంద్రబాబు, యశోద కృష్ణ, చంద్రబాబు, జొన్నలగడ్డ వెంకటరత్నం, బాబురావు, అబ్దుల్ ఖాదర్, సుధీర్ బాబు, హనుమాన్‌సింగ్, ధర్మసింగ్, సత్తార్ తది తరులు పాల్గొన్నారు.

భూ రికార్డులు కచ్చితంగా ఉండాలి

మంగళగిరి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): దేవదాయ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో దేవుని మాన్యాల 1బీ, అడంగల్, ఆర్ఎస్ఆర్ ప్రకారం సరిపోల్చి రికార్డులు కచ్చితంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని దేవదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ సూచించారు. దేవదాయ శాఖకు సంబంధించి గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల అధికారులతో ఆదివారం మంగళగిరి టీటీడీ కల్యాణ మండపంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. భూముల రికార్డులపై.. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ జి.మాధవి, వివిధ ఆలయాల కార్యనిర్వహణాధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.65 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	122, 132, 142
చికెన్ విత్ స్కిన్(కిలో)	230.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	240.00

యూనివర్సిటీ గేమ్స్‌లో ముఖేష్‌కు స్వర్ణం

తాడేపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌లో గుంటూరుకు చెందిన నేలవల్లి ముఖేష్ స్వర్ణ పతకం సాధించారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో గత నెల 24 నుంచి ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ షూటింగ్ పోటీలు జరుగుతున్నాయి. ఆదివారం రాజస్థాన్ స్టేట్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో కేఎల్ యూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహించిన ముఖేష్ స్వర్ణ పతకం గెలిచారు. రిలే లో 600 గాను 578 పాయింట్లు సాధించి నాలుగో స్థానంలో నిలిచిన ముఖేష్, ఫైనల్‌లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. పంజాబ్ యూనివర్సిటీకి చెందిన అంతర్జాతీయ క్రీడాకారుడు ఆదిత్య మల్రా రజతం, అదే వర్సిటీకి చెందిన ఒలింపిక్ కాంస్య పతక విజేత సరబ్ జ్యోత్ సింగ్ కాంస్యం గెలిచారు. 27న జరిగిన 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ టీం విభాగంలో నేలవల్లి ముఖేష్, తనిష్క్, మురళీధర్‌నాయుడు, నాగసాయి, తరుణ్‌లతో కూడిన కేఎల్ యూనివర్సిటీ బృందం రజత పతకం సాధించింది. ముఖేష్‌ను రాష్ట్ర రైఫిల్ అసోసియేషన్ కార్యదర్శి డి.రాజకుమార్, వర్సిటీ స్పోర్ట్స్ విభాగం డీన్ హరి కిషోర్, పీడీలు గౌతం, శ్రీహరి అభినందించారు.



బంగారు పతకంతో ముఖేష్

గంజాయి ముఠా అరెస్టు

● 494 గ్రాముల హాష్ ఆయిల్ స్వాధీనం ● ఐదుగురి అరెస్ట్

మాచర్ల రూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): వెల్దుర్తి మండల పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ముఠాను ఇన్‌చార్జి ఎస్ఐ అశోక్ అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆదివారం మాచర్ల పట్టణంలోని రూరల్ పోలీస్‌స్టేషన్లో గురజాల డీఎస్పీ జగదీష్ వెల్లడించారు. వెల్దుర్తి మండలం మండాది కానాగు వద్ద హాష్ ఆయిల్ కలిగి ఉన్న రమణి అరవింద, షేక్ నాగూల్ షరీఫ్, నజీర్, పఠాన్ సిరాజ్‌ఖాన్, సలీంను అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. వీరి నుంచి 5ఎంఎల్ సీసాల్లో నింపుతున్న 494 గ్రాముల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని విచారించగా ఒడిశాలోని చిత్రకొండ పరిసర ప్రాంతాల నుంచి ఆయిల్‌ను తీసుకొస్తున్నామని చెప్పారని వెల్లడించారు. నిందితులు హాష్ ఆయిల్ ఎవరికి విక్రయించారో గుర్తించి తదుపరి చర్యలు తీసుకొనేందుకు దర్యాప్తును వేగవంతం చేస్తామని డీఎస్పీ తెలిపారు. నిందితులను మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరుచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు చెప్పారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జగదీష్

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

చెరుకుపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అనుమానస్పద స్థితిలో యువకుడు మృతిచెందిన ఘటన ఆదివారం చెరుకుపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. చెరుకుపల్లికి చెందిన బచ్చుసాయి(32)అనే యువకుడికి భార్యతో విభేదాలు వచ్చాయి. పెళ్లి జరిగినప్పటి నుంచి భార్య యువకుడిని ఇబ్బందులకు గురిచేస్తోందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ పరిస్థితులలో ఉదయం ఆరుంబాక జాతీయర హదారి పక్కన యువకుడి మృతదేహం అనుమానస్పద స్థితిలో కనిపించడంతో వారు పోలీసులకు ఫిరాద్యు చేశారు. దీంతో యువకుడి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలిమంచామని ఎస్ఐ టి.అనిల్‌కుమార్ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.



రోడ్డు పక్కన మృతదేహం

బాధితులకు రూ.10 లక్షల సీఎం సహాయ నిధి..



నగదు చెక్కును బాధితురాలికి అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు (కొల్లూరు), నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఊపిరితిత్తుల సమస్యతో వైద్యశాలలో చికిత్స పొందిన ఓ మహిళకు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు రూ.10 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు చెక్కును ఆదివారం అందజేశారు. భట్టిప్రోలుకు చెందిన కంచర్ల సదాలక్ష్మి ఊపిరితిత్తుల సమస్య వల్ల తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో భర్త ఫణిభూషణ్ ఆమెకు హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స చేయించారు. చికిత్స కోసం రూ.30 లక్షలు అవసరం కావడంతో సొంత ఇంటిని విక్రయించారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వారిని ఆదుకునేందుకు తన వంతు కృషి చేశారు. ఆయన సిఫారసు మేరకు.. రూ.10 లక్షలు సీఎంఆర్ఎఫ్ మంజూరు చేశారు. బాధితురాలిని ఆమె స్వగృహంలో పరామర్శించిన ఎమ్మెల్యే నగదు చెక్కును అందజేశారు. నిలువ నీడ లేకుండా పోయిన కుటుంబానికి మూడు సెంట్ల స్థలం కేటాయించాలని తహసీల్దారు శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే సూచించారు. ఏఎంసీ ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, టీడీపీ మండలా అధ్యక్షుడు వాకా శేషుబాబు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్యశ్రీనివాసకుమార్, భట్టిప్రోలు పీఏసీఎస్ అధ్యక్షుడు పరుచూరి రమేష్, డీసీ అధ్యక్షులు కర్ణ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తెనాలి రైల్వేస్టేషన్ వద్ద వృద్ధురాలి మృతదేహం

తెనాలి క్రైం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): తెనాలి రైల్వేస్టేషన్ వద్ద వృద్ధురాలి మృతదేహన్ని గుర్తించినట్లు జీఆర్పీ ఇన్‌చార్జి ఎస్ఐ రమేష్‌బాబు ఆదివారం తెలిపారు. సుమారు 60-65 ఏళ్ల వృద్ధురాలి మృతదేహం స్టేషన్ నార్త్ యార్డు సమీపంలో 3-4 లైన్ల మధ్య పడి ఉందన్న సమాచారంతో పోలీసులు పరిశీలించారు. మృతదేహం సమీపంలో గడ్డి మందు బాటిల్, మృతురాలు వాంతులు చేసుకున్న ఆనవాలు, చేతిగోళ్లు నీలం రంగులోకి మారి ఉండటం గుర్తించామని, మృతురాలి వద్ద చీరాల-విజయవాడ రైలు టికెట్ లభించిందని తెలిపారు. చీరాల స్టేషన్‌లో శనివారం సాయంత్రం 4.50కి టికెట్ కొనుగోలు చేసిందని.. రాత్రికి తెనాలి స్టేషన్‌లో దిగి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చునని భావిస్తున్నారు. మృతురాలి చేతిపై పచ్చబొట్టు ఉందని, పింక్ కలర్ చీర ధరించిందన్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించినట్లు తెలిపారు.



వృద్ధురాలి మృతదేహం

లారీ ఢీకొని వ్యక్తి మృతి

సత్తెనపల్లి రూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధూళిపాళ్ల భాగ్యనగర్ కాలనీ వద్ద లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. కాలనీకి చెందిన చలంచర్ల ప్రభుదాసు(32) వెన్నాదేవిలోని నర్సరీలో వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నాడు. తెల్లవారుజామున మిర్చి పొలానికి నీరు పెట్టి.. ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్రభుదాసు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య కోటేశ్వరమ్మ నిండు గర్భిణీ. ఘటనా స్థలాన్ని రూరల్ పోలీసులు పరిశీలించి, కేసు నమోదు చేశారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

తెనాలి క్రైం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను రూరల్ పోలీసులు ఆదివారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. కొల్లూరు మండలం క్రీస్తులంకకు చెందిన సీతారామయ్య తన ట్రాక్టర్లతో నదిలో నుంచి అక్రమంగా ఇసుక లోడ్ చేసుకుని చుండూరు మండలం వలివేరులో అమ్మకానికి తరలిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

మంచికల్లులో మరో పోలింగ్ బూత్ ఏర్పాటు

రెంటచింతల, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని మంచికల్లు గ్రామంలో మరో పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తహసీల్దార్ మేరీ కనకం చెప్పారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఇప్పటి దాకా నాలుగు బూత్‌లున్నాయని పేర్కొంటూ ఓటర్ల సౌకర్యం కోసం మరో బూత్‌ను ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని 11 గ్రామాల్లోని ఓటర్ల సంఖ్య 40595 ఉండగా మంచికల్లులో 3428 మంది ఓటర్లున్నట్లు తహసీల్దార్ చెప్పారు. నూతన పోలింగ్ బూత్‌కు 266 నెంబర్ కేటాయించామన్నారు.

సీపీఐ సమావేశాన్ని జయప్రదం చేయండి

దాచేపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): సీపీఐ జనరల్ బాడీ సమావేశం జయప్రదం చేయాలని జిల్లా సహాయకార్యదర్శి షేక్ హుస్సేన్ కోరారు. ఆదివారం సీపీఐ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి పత్తిపాటి నాగరాజు అధ్యక్షత వహించారు. డిసెంబరు 4వ తేదీన నారాయణపురంలోని సీపీఐ కల్యాణమండపంలో జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

నేడు పింఛన్ల పంపిణీ

పిడుగురాళ్ల, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సోమవారం పట్టణంలోని 9, 10 వార్డులలోని పింఛన్‌దారులకు పింఛన్ అందజేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు.

నేడు భగవద్గీత పారాయణం

పిడుగురాళ్ల, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వెనుక వున్న శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం సాయంత్రం 6 గంటలకు భగవద్గీత పారాయణం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కమిటీ అధ్యక్షుడు యేలూరి రామాంజనేయులు తెలిపారు.

మాంటిస్సోరి విద్యార్థుల ప్రతిభ

పిడుగురాళ్ల, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా బాలోత్సవ కార్యక్రమం శని, ఆదివారాలలో నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాల ఆవరణలో జరిగాయి. పట్టణంలోని మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం స్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థినులు పలు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలో రెండవ బహుమతి సాధించారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఎస్ఎంవీ బాష, ప్రిన్సిపాల్ నిర్మల అభినందించారు.

వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

పెదకూరపాడు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): పెదకూరపాడులో ఆదివారం పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహించారు. తనిఖీలో వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు లేని వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ గిరిబాబు తెలిపారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చ రించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఆయన సూచించారు.

అనారోగ్యంతో పబ్లిక్ హెల్త్ వర్కర్ సాధిక్ మృతి

గురజాలటౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): గురజాల నగర పంచాయతీలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా పనిచేస్తున్న షేక్ సాధిక్ ఆదివారం ఆనారోగ్య కారణాలతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న నగర పంచాయతీ కమిషనర్ శివన్నారాయణ పట్టణంలోని సాధిక్ గృహానికి చేరుకొని భౌతికకాయానికి నివాళులర్పించారు. మట్టిఖర్చుల నిమిత్తం మృతుని భార్య నజీమూన్‌కు రూ.10 వేలను అందించారు.

అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త అంజయ్య..

కారంపూడి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కారంపూడి పట్టణానికి చెందిన టీడీపీ కార్యకర్త చల్లా అంజయ్య ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను మృతుడి కుటుంబసభ్యులకు అందించారు. బీసీ సెల్ జిల్లా కార్యదర్శి గోరంట్ల నాగేశ్వరరావు, చప్పిడి శివ తదితరులు నివాళులర్పించారు.

7న ఎన్ఎంఎంఎస్ పరీక్ష

రెంటచింతల, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): జాతీయ ఉపకార వేతన పరీక్ష(ఎన్ఎంఎంఎస్)ను ఈ నెల 7న నిర్వహించనున్నట్లు రెంటచింతల ఎంఈవో-1, ఇన్‌చార్జి డిప్యూటీ ఈవో ఏసుబాబు ఆదివారం ఓ ప్రకటనలో చెప్పారు. వెబ్‌సైట్, వాట్సాప్‌లోని మన మిత్ర యాప్ నుంచి హాల్ టిక్కెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

కారంపూడి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలో సోమవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటించనున్నారు. ఉదయం 8:30 గంటలకు కారంపూడిలోని ఎన్టీఆర్ టీసీ కాలనీలో పింఛన్ల పంపిణీలో పాల్గొననున్నారు. అనంతరం సీసీ రోడ్ల శంకుస్థాపన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూమిపూజ, తరగతి గదుల ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు.

ఉచిత వైద్య శిబిరం

వెల్దుర్తి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని మండాది ఎంపీపీ స్కూల్లో ఆదివారం మోక్షిత్ రిషిక ఫౌండేషన్ ఆధ్వర్యాన శ్రీఅంజలి హాస్పిటల్ డాక్టర్లు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ దుర్గాప్రసాద్ రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. సుమారు 300మందికి వైద్య సేవలందించారు. కార్యక్రమంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కేతావత్ పాండునాయక్, అక్కిరెడ్డి పాల్గొన్నారు.

కృష్ణానదిలో కలుస్తున్న వ్యర్థాలు

ఆందోళనలో స్థానిక గ్రామాల ప్రజలు



తంగెడ కృష్ణానది బ్రిడ్జి వద్ద నదిలో పేరుకుపోయిన రసాయన వ్యర్థాలు

దాచేపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కృష్ణానదిలో వ్యర్థాలు కలవటంతో నీరు కలుషితమవుతోంది. దాచేపల్లి మండలం తంగెడ సమీపంలోని కృష్ణానదిపై నిర్మించిన బ్రిడ్జి వద్ద రసాయన వ్యర్థాలు కలుస్తున్నాయి. ఫలితంగా కృష్ణానది తీరు రంగు మారిపోతున్నాయి. నదీ గర్భంలో ఉన్న జీవులు కూడా మృత్యువాత పడుతున్నాయి. ఆ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతుంది. కృష్ణానది ఇరువైపులా ఉన్న పరిశ్రమలు, కృష్ణానదికి ఉపనదులుగా ఉన్న మూసీనది, దాచేపల్లిలో ప్రవహించే నాగులేరు, సమీపంలోని పరిశ్రమలకు చెందిన వ్యర్థాలను నీటి ప్రవాహాల్లో వదిలివేస్తున్నారు. అవి నదిలోకి చేరుతున్నాయి. కృష్ణానది ఒడ్డున వాడపల్లి, మట్టపల్లి, సైదెల్లిస్వామి దర్గా, ఎన్నో పల్లెలు ఉన్నాయి. నదికి ఇరువైపులా నివాసం ఉండే గ్రామాలవారు కృష్ణానది నీటినే తాగునీరుగా ఉపయోగిస్తున్నారు. కృష్ణా జలాలు కలుషితం అవుతుండటంతో స్థానికుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. తంగెడ సమీంపలోని కృష్ణానది నుంచి తాగునీరును పైపులైన్ ద్వారా గ్రామానికి తరలిస్తారు. కలుషిత నీటిని తాగాలంటే గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. కృష్ణానది కలుషితాన్ని విపత్తుగా భావించి అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దిత్వా తుఫాన్‌పై రైతుల్లో అలజడి

పిడుగురాళ్ల, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): దిత్వా తుఫాన్ ప్రభావంతో రైతుల్లో అలజడి రేగుతోంది. వరుస తుఫాన్‌లతో ఖరీఫ్‌లో పండించిన పంటలపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దిత్వా తుఫాన్ ప్రభావంతో కొంతమంది రైతులు వరి కోతలు వాయిదా వేసుకోగా, మరికొంత మంది రైతులు ధాన్యాన్ని గోడౌన్‌లోకి చేర్చేపనిలో వున్నా రు. ఆదివారం మధ్యాహ్నం నుండి తుఫాన్ ప్రభావంతో వాతావరణంలో మార్పులు ఏర్పడి అక్కడక్కడ జల్లులు పడుతుండటంతో రైతులు ధాన్యాన్ని తడవకుండా పట్టలు కప్పేపనిలో నిమగ్నమయ్యారు.

వరి పంటలో జాగ్రత్తలు పాటించాలి

రాగల మరో నాలుగురోజులు వరికోతలను వాయిదా వేసుకోవడంతోపాటు ధాన్యపు రాశులపై పట్టలు కప్పుకోవాలని పిడుగురాళ్ల ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు రైతులకు సూచించారు. దిత్వా తుఫాన్ నేపథ్యంలో నూర్చిన ధాన్యం రెండుమూడు రోజులు ఎండబెట్టేందుకు వీలుకాకపోతే గింజ మొలకెత్తకుండా, రంగు మారకుండా క్వింటా ధాన్యానికి కిలో ఉప్పు, 20 కిలోల ఊక కలపాలని వ్యవసాయ శాఖ అధికారి ఎం సంధ్యారాణి తెలిపారు.

అగ్రిగోల్డ్ బాధితుల ఆవేదన యాత్రను జయప్రదం చేయాలి

దుర్గి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి ధర్నా చౌక్ వరకు ఈనెల 3వ తేదీన నిర్వహించనున్న అగ్రిగోల్ కంపెనీ బాధితుల ఆవేదన యాత్రను జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మధుసూదనరావు కోరారు. ఆదివారం దుర్గిలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసోసియేషన్ పిలుపుమేరకు జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లోని అగ్రిగోల్డ్ బాధితులు ఈ యాత్రకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

శ్రీలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే ప్రవీణ్

అమరావతి: మండలంలోని ముత్తాయపాలెంలో ఉన్న శ్రీనిదానంపాటి ప్రసన్నలక్ష్మి 35 వార్షిక మహోత్సవం ఆదివారం జరిగింది. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లావణ్య దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం గ్రామదేవతలకు పూజలు, అమ్మవారికి కుంకుమ పూజ, శ్రీసీతారాముల శాంతి కల్యాణం, హోమాలు జరిగాయి. భక్తులకు ఉత్సవ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



శ్రీలక్ష్మీ అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్ దంపతులు

ప్రజల వద్దకు ఎమ్మెల్యే కార్యక్రమంలో సమస్యల వెల్లువ

● రెవెన్యూ, రీసర్వే, భూముల ఆన్‌లైన్ అర్జీలే అధికం

క్రోసూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో మొదటివారం ప్రజల వద్దకు ఎమ్మెల్యే కార్యక్రమంలో సమస్యలు వెల్లువెత్తాయి. మొత్తం ఐదు మండలాల్లోని ఆరు గ్రామాల్లో ప్రజలకు వద్దకు ఎమ్మెల్యే కార్యక్రమం జరిగింది. వ్యక్తిగత సమస్యలు తీసి పక్కన పెడితే ఆరు గ్రామాల్లో మొత్తం ప్రధానంగా 267 అర్జీలు ఎమ్మెల్యేకు అందాయి. వాటిలో అధిక భాగం రెవెన్యూ సమస్యలు, రీసర్వే సమస్యలు, భూముల ఆన్‌లైన్ సమ స్యలు ఉన్నట్టు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు వారు తెలియజేశారు. ఆ తరువాత అధిక భాగం సమస్యలు విద్యుత్‌కు సంబంధించి ఉన్నాయి. మండలంలో వంద రోజులు వంద గ్రామాల పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గత ఆదివారం క్రోసూరు మండ లం ఎర్రబాలెంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎర్రబాలెంలో 60 అర్జీలు, బయ్యవరంలో 35, అమరావతి మండలం వైకుంఠపురంలో 35, పెదకూరపాడు మండలం జలాలపురంలో 66, అచ్చంపేట మండలం కస్తలలో 45, బెల్లంకొండ మండలం వన్నాయపాలెంలో 26 అర్జీలు ప్రజల నుంచి స్వీకరించారు. మొత్తం నియోజకవర్గంలో ఆరు గ్రామాల్లో రెవెన్యూ సమస్యలను బేరీజు వేసుకున్న ఎమ్మెల్యే నియోజకవర్గంలో రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. రెండో వారంలో కార్యక్రమం అమ రావతి మండలంలోని పెదమద్దూరులో ప్రారంభిస్తారు.

వార్డులో పర్యటన



9వ వార్డులో ప్రచారం చేస్తున్న టీడీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బలిజేపల్లి సురేష్‌కుమార్

సత్తెనపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 9వ వార్డులో టీడీపీ నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బలిజేపల్లి సురేష్ కుమార్, వార్డు కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఏ సమస్య ఉన్నా చెప్పాలని కోరారు. కార్యక్రమంలో దాసరి విజయకుమార్, అమరేశ్వరరావు, బీ శ్రీనివాసరావు, కొత్తపల్లి శ్రీను, గనుపల్లి అబ్రహం నవనీతరాజు తదితరులు పాల్గొన్నారు.

పెంచలయ్య హత్యను నిరసిస్తూ సీపీఎం ధర్నా



క్రోసూరులో ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

క్రోసూరు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): నెల్లూరులోని బోడిగాడి తోటలో సీపీఎం నాయకులు పెంచలయ్య హత్యను నిరసిస్తూ ఆ పార్టీ నాయకులు ఆదివారం క్రోసూరులో ధర్నా నిర్వహించారు. సీపీఎం కార్యకర్తలు అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద నిరసన ప్రదర్శన చేశారు. గంజాయిని మాఫియాను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని సీపీఎం నాయకులు విమర్శించారు. పెంచలయ్య హత్యకు కారకులైన గంజాయి మాఫియాను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. గంజాయి మాఫియాకు రాజకీయ నాయకుల అండదండలు ఉండటం వలనే దాడులు, హత్యలు జరుగుతున్నాయన్నారు. సీపీఐటీయూ నాయకులు గంజిమాల రవిబాబు, సీపీఎం మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావు, సీపీఎం నాయకులు వెంకటేశ్వర్లు, వెలిశమ్మ, గోపీకృష్ణారెడ్డి, గర్నెపూడి మహేష్, నాగ సంధ్య, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



రెడ్డిగూడెంలో సమావేశమైన టీడీపీ నేతలు

రాజుపాలెం, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రతి గ్రామంలో టీడీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాల్సిన అవసరం వుం దని పార్టీ పరిశీలకులు, రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు అక్కినపల్లి బాలయ్య తెలిపారు. ఆదివారం రెడ్డిగూడెం గ్రామంలో పార్టీ పరిస్థితి, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన అంశాలపై మండల పార్టీ కన్వీనర్ అంచుల నరసింహారావు, పేతురు, అల్లాభక్షు, బాబావలి, పఠాన్ ఉస్మాన్, పలువురు పార్టీనేతలతో సమావేశం నిర్వహించి కార్యకర్తకు పలు సూచనలు చేశారు.

గోకులం పశు పోషకులకు వరం

● రెండో విడత 24 షెడ్ల నిర్మాణాల మంజూరు



విప్పర్లలో నిర్మించిన గోకులం షెడ్డు

క్రోసూరు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం పశుపోషకులకు అండగా నిలుస్తుంది. ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్లు నిర్మించుకోవటానికి ఆర్థికసాయం చేస్తుంది. పశు సంవర్ధకశాఖ, డ్వామా ఆధ్వర్యంలో క్రోసూరు మండలం లో మొదటి విడతలో 24 షెడ్లకు, రెండో విడతలో మరో 24 షెడ్లకు నిధులు మంజూరై గోకులాలు నిర్మించాలని నిర్ణయించారు. లబ్ధిదారులు పది శాతం నిధులు చెల్లిస్తే మిగిలిన 90 శాతం ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు చేస్తారు. పశువుల కోసం షెడ్లు నిర్మించుకోవ టం సన్నకారు రైతులకు భారంగా మారిన సమయంలో ప్రభుత్వం సాయం చేస్తుండటం తో రైతులకు ఆర్థిక వెసులుబాటు లభించింది. పశువులకు ఎండ, వానల నుంచి రక్షణ లభిస్తుంది. పాడి ప్రగతి సాధించాలనే లక్ష్యంతో మినీ గోకులాల నిర్మాణంతో పశువుల షెడ్ల నిర్మాణానికి 90 శాతం, గొర్రెలు, మేకలు, కోళ్ళ షెడ్లకు 70 శాతం ప్రభుత్వం రాయితీ ఇస్తుంది. మొదటి విడత యూనిట్‌కు గరిష్ఠంగా రూ.2.07 లక్షలు లబ్ధిదారులకు లబ్ధి చేకూరింది. రెండో విడతలో రూ.లక్షా80 వేలు గరిష్ఠంగా లబ్ధి చేకూరుతుంది. మండలంలో ఇప్పటివరకు సుమారు 30షెడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత మొదటి విడత మంజూరు చేసిన షెడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. రెండో విడత నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయి.

రవితేజ హాస్పిటల్‌లో ఐవీఎఫ్ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్

● ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి



ఐవీఎఫ్ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్లో పరికరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రవితేజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన ఐవీఎఫ్ టెస్ట్‌ట్యూబ్ బేబీసెంటర్‌ను ఆదివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్లలో రవితేజ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్‌లో నూతనంగా కిరణ్ ఐవీఎఫ్ హైదరాబాద్ ఆధ్వర్యాన మొదటిసారిగా టెస్ట్‌ట్యూబ్ బేబీ కేంద్రం ఏర్పాటుచేయడం శుభసూచకమన్నారు. సంతానం లేని దంపతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ సుష్మ, మున్సిపల్ చైర్మన్ మదార్‌సాహెబ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, మద్దిగపు పెద్ద వెంకట్రామిరెడ్డి, చిన్నవెంకట్రామిరెడ్డి, రాష్ట్ర వాణిజ్యవిభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, టీజేపీ అధ్యక్షుడు ఓర్సు క్రాంతికుమార్, జనసేన పట్టణ అధ్యక్షుడు లాల్ కృష్ణగౌడ్, బండ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న డీఎస్పీ హనుమంతరావు

సత్తెనపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): సత్తెనపల్లి పట్టణంలోని డీఎస్పీ కార్యాలయ ఆవరణలో ఆదివారం రాత్రి రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలోగల అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలో చురుగ్గా ఉన్న పదిమంది రౌడీషీటర్లను డీఎస్పీ కార్యాలయానికి పిలిపించి డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో ఎస్ఐలు, సీఐలు కౌన్సెలింగ్ ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎటువంటి గొడవలకు పాల్పడినా సహించేది లేదని హెచ్చరించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా అందరూ పోలీసు శాఖకు సహకరించాలన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. పది సంవత్సరాలు ఎటువంటి కేసులు లేని రౌడీషీటర్లపై రౌడీషీటు తొలగిస్తామన్నారు. 50 సంవత్సరాలు వయస్సు పైబడి ఎటువంటి కేసులు లేని రౌడీషీటర్లపై కూడా షీటు తొలగిస్తామన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకే అర్హులైన వారిపై రౌడీషీట్లను తొలగిస్తామన్నారు. ఎటువంటి గొడవల్లో పాల్గొనవద్దని రౌడీషీటర్లకు డీఎస్పీ సూచించారు. కౌన్సెలింగ్‌లో సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల ఎస్ఐలు, సీఐలు పాల్గొన్నారు.

బూత్ కన్వీనర్లు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

● మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పూజల వెంకటకోటయ్య



మాట్లాడుతున్న రాజుపాలెం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పూజల వెంకట కోటయ్య తదితరులు

మాచవరం, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో బూత్ కన్వీనర్లు పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని రాజుపాలెం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, మాచవరం మండల పోలింగ్ బూత్‌ల పరిశీలకుడు పూజల వెంకటకోటయ్య సూచించారు. ఆదివారం మండలంలోని చెన్నాయపాలెం, మాచవరం, నాగేశ్వరపురం తండా గ్రామాల్లోని 143, 168, 188 బూత్‌లను పరిశీలించారు. అనంతరం మాచవరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెంకటకోటయ్య మాట్లాడుతూ ఆయా బూత్‌లలో గత ఎన్నికల్లో టీడీపీకి మెజార్టీ తక్కువగా రావటంతో బూత్‌లను పరిశీలించి కన్వీనర్లతో మాట్లాడటం జరిగిందన్నారు. రానున్న స్థానిక సంస్థలు, సాధారణ ఎన్నికల్లో అన్ని బూత్‌ల కన్వీనర్లు మెజార్టీలు వచ్చేవిధంగా తమ వంతు కృషి చేయాలని సూచించారు. విలేకరుల సమావేశంలో మండల పార్టీ కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్ యామని రామారావు, నరసరావుపేట పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి యడ్లపల్లి రామారావు, చల్లాపల్లి నరసింహారావు, ఆయా గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే వంద గ్రామాల పర్యటన

● టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మస్తాన్ షరీఫ్

బెల్లంకొండ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్వయంగా గ్రామాల్లోకి వెళ్లి ప్రజల సమ స్యలు తెలుసుకొని వెంటనే పరిష్కార మార్గాన్ని చూపించేందుకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వంద రోజులు వంద గ్రామాల పర్యటన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్, టీడీపీ మండల అధ్యక్షుడు అక్కల వెంకట రామిరెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం బెల్లంకొండ పార్టీ కార్యాల యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం బెల్లంకొండ మండలంలో ఏదో ఒక గ్రామంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లమేకల లక్ష్మీనారాయణ, గుడిసె కొండయ్య, వెన్నా సీతారామిరెడ్డి, ఓర్సు ఆనంద్, ఆసుల జగన్, బ్రహ్మారెడ్డి, వెంకటాయపాలెం సర్పంచ్ భూక్యా శ్రీనునాయక్, మేశం శ్రీరామ్మూర్తి, బెల్లంకొండ సర్పంచ్ జ్యోతి సముద్రం, మాజీ సర్పంచ్ సయ్యద్ జానీ, డీలర్ సుభానీ, పీఎస్‌కే రసూల్, వైస్ సర్పంచ్ చిట్టి, వెంకటేష్, అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పిన్నెల్లి సోదరులకు ఉరిశిక్ష విధించాలి

● టీడీపీ మండల అధ్యక్షుడు వీరాస్వామి యాదవ్




విలేకరులతో మాట్లాడుతున్న వీరాస్వామి యాదవ్

విజయపురిసౌత్, నవంబరు 30 (ఆంధ్ర జ్యోతి): పిన్నెల్లి సోదరులు మాచర్ల నియోజకవర్గంలో సృష్టించిన మారణకాండకు వారికి ఉరిశిక్ష విధించాలని టీడీపీ మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ అన్నారు. ఆదివారం విజయపురిసౌత్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. పిన్నెల్లి సోదరులకు మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి వత్తాసు పలకడం దుర్మార్గమన్నారు. పిన్నెల్లి సోదరులు సృష్టించిన రౌడీయిజాన్ని నియోజకవర్గ ప్రజలు ఓటుతో కుప్పకూల్చారన్నారు. అరాచకాలే హద్దుగా చెలరేగిన పిన్నెల్లి బ్రదర్స్‌తోపాటు వారి అనుచరులపై ఉక్కుపాదం మోపాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ విజయపురిసౌత్ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, జనసేన అధ్యక్షుడు రాహుల్, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు అప్పలరాజు, ఆడెపు కోటయ్య, జనసేన నేతలు పండు, కట్టా రాజు, రాంచంద్, మస్తాన్, బాషా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సాగరమాత ఆలయంలో భక్తుల ప్రార్థనలు

విజయపురిసౌత్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక సాగరమాత ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ విచారణ గురువు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ మాట్లాడుతూ సర్వ మానవ పాపాలను తొలగించేందుకు దైవ కుమారుడైన ఏసుక్రీస్తు మానవ రూపాన్ని ధరించి సమస్త జీవకోటి ఆచరించాల్సిన విధి, విధానాలను వెలుగులోకి తెచ్చారన్నారు. అనంతరం దివ్యబలిపూజను నిర్వహించారు. తేరు ప్రదక్షిణలో భారీగా పాల్గొన్నారు.

అమృతమూర్తికి అశ్రునివాళి



మరణం : 17-11-2025
కీ॥శే॥ దండా సాంబశివరావు గారు
చైర్మన్ : శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానము,
సెక్రటరి : R.V.V.N. కాలేజ్, ధరణికోట, అమరావతి
మంచికి మారుపేరుగా నిలచి, అందరికి ప్రేమ, ఆప్యాయతలు పంచి, సమాజ శ్రేయస్సుకు,
కుటుంబ ఉన్నతికి శ్రమించిన మీరు మా నుండి దూరమైననూ సదా మా హృదయాలలో ఎల్లప్పుడూ చిరస్మరణీయులే.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... మీకివే మా అశ్రునివాళి
భార్య : దండా సామ్రాజ్యం
కుమారులు - కోడళ్ళు : దండా సుధాకర్ - విశాలి
మనుమరాళ్ళు : కాకర చరిత - విజయ్ సాయి త్రిపుర
మనుమడు : మారుతి వెంకట గణేష్
దండా రమేష్ - స్వర్ణలత
మనుమరాలు : మనస్వి
కుమార్తె - అల్లుడు : పతకమూరి ఉషారాణి - శశిభూషణ్
మనుమరాలు : సాయి శిశిర
సంస్మరణ సభ & పెద్దకర్మ : ది. 1-12-2025 సోమవారం, ఉదయం 10:30 ని॥లకు, అమరావతి (మం), ధరణికోట గ్రామములోని J.B. గార్డెన్స్ నందు జరుపబడును. తెలియపరచడమైనది.

జన్మదిన శుభాకాంక్షలు



మా మిత్రుడు
శ్రీ మండవ రవి గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ మండవ రవి గారు
మీ మిత్రుడు
కొమెర లక్ష్మీ నారాయణ
మరియు ఫ్రెండ్ సర్కిల్, మాచర్ల

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రః 99854 11226, 99854 11220
99852 07026

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా రంగోలి పోటీలు

నరసరావుపేట లీగల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల ప్రకారం పట్టణంలోని పీఎస్సీ అండ్ కేఆర్ కళాశాల ఆవరణలో ఆదివారం రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు వివిధ ఎన్జీవోల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా లెప్రసీ టీబీ అధికారి డాక్టర్ మాధవీలత మాట్లాడుతూ జిల్లాలోని ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో పనిచేసే ఎన్జీవో సంస్థలు పాల్గొంటూ రంగోలి కార్యక్రమంలో వివిధ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు హెచ్ఐవీపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో వివిధ ఎన్జీవోల సిబ్బంది లింక్ వర్కర్లు స్టాఫ్ పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

చిలకలూరిపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామ పరిధిలోని జగనన్న కాలనీలో కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను చిలకలూరిపేట రూరల్ పోలీస్ ఎస్ఐ జి.అనిల్ కుమార్ అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.2,500 నగదు, రెండు కోడి పుంజులు, మూడు మోటర్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. మండల పరిధిలో కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ అనిల్ కుమార్ హెచ్చరించారు.

150 మందికి వైద్య పరీక్షలు

నాదెండ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన నాదెండ్లలోని శ్రీ సాయి ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రాంగణంలో గుంటూరుకు చెందిన శ్రీసాయి సత్య ఆస్పత్రి వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్య బృందం 150మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మెరుగైన చికిత్స కోసం కొందరిని గుంటూరులోని ఆస్పత్రికి సిఫార్సు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస నాయుడు, ప్రతినిధి అల్లూరి సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాల విద్యార్థులకు ఏడు బహుమతులు

యడ్లపాడు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): బాలోత్సవ్ పోటీలలో యడ్లపాడు నారాయణ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఏడు అంశాలలో బహుమతులు సాధించారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో శని, ఆదివారాలలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రంగోలి, సోలో సింగింగ్, మ్యాథ్స్ క్విజ్, మ్యూజిక్, మైమ్ షో, స్టోరీ టెల్లింగ్ విభాగాల్లో పోటీలు నిర్వహించిన పోటీల్లో పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచారు. బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ పోపూరి వెంకటేశ్వర్లు, సెక్రటరీ బ్రహ్మానందం, ప్రిన్సిపాల్ చెరుకూరి సృజన, ఉపాధ్యాయులు వేణు, గణేష్, ఝాన్సీ, ధనలక్ష్మి, మల్లేశ్వరి, నాగమణి, సురేఖ, స్రవంతి, అరుణకుమారిలు అభినందించారు.

నేడు మండలంలో జీవీ పర్యటన

బొల్లాపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సోమవారం మండలంలో పర్యటించనున్నారు. వడ్డెంగుంటలో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం, గాంధీనగర్ రావులాపురం రోడ్డునుంచి పలుకూరు వరకు రూ.నాలుగున్నర కోట్లతో నిర్మించబోయే తారురోడ్డుకు శంకుస్థాపన, వెల్లటూరులో రూ.70లక్షలతో జల జీవన్ మిషన్ నిధులతో ఇంటింటికి కుళాయి పథకం శంకుస్థాపన కార్యక్రమాలతోపాటు పలు అభివృద్ధి పనుల్లో ఆయన పాల్గొంటారన్నారు.

22న ఎన్జీవో అసోసియేషన్ పల్నాడు యూనిట్ ఎన్నికలు

నరసరావుపేట లీగల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 22వ తేదీన ఎన్జీవో అసోసియేషన్ పల్నాడు యూనిట్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి షేక్ నాగూర్ షరీఫ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏ విద్యాసాగర్ ఎన్నికల అధికారిగా నాగూర్ షరీఫ్‌ను సహాను ఎన్నికల అధికారిగా గుంటూరు జిల్లా కార్యదర్శి శ్యామ్ సుందర్ శ్రీనివాస్‌ను పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి రాంప్రసాద్‌ను నియమించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 232 మంది ఓటర్లు ఉన్నారన్నారు. డిసెంబరు 6వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరణ 17 పోస్టులకు స్వీకరిస్తామన్నారు. నామినేషన్ పరిశీలన పోటీచేసే వారి జాబితా సాయంత్రం ఏడు గంటలకు ప్రకటిస్తామన్నారు. ఈ మేరకు ఎన్నిక షెడ్యూల్ ఆదివారం నరసరావుపేట ఏపీ ఎన్జీవో హోం నోటీస్ బోర్డులో అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.

మద్యం దుకాణాల్లో ఎక్సైజ్ శాఖ అధికారుల తనిఖీలు

రొంపిచర్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రొంపిచర్ల, ఆరేపల్లి గ్రామాల్లో గల త్రికోటేశ్వర, నీలకంఠేశ్వర, ఆరేపల్లి శ్రీ లక్ష్మీ వైన్ షాపులను ఈపూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆదివారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం అమ్మకాలు జరిగేలా చూడాలన్నారు. మండలంలో కల్తీ మద్యం, నకిలీ మద్యం, కల్తీ కల్లు, నాటు సారా, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమాల్లో ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నివారణ మందు పిచికారి

రొంపిచర్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నలగార్లపాడు గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో దోమల నివారణ మందును ఆదివారం పిచికారి చేశారు. గ్రామంలో మలేరియా, టైఫాయిడ్ వ్యాధుల బారిన పడకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డ్రోన్ ద్వారా మలాథియాన్ మందును పిచికారి చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ వీధుల్లో ఉండే చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రతకు ప్రజలు సహకారం అందించాలన్నారు.



మాంసం విక్రయదారుల కోసం నూతనంగా ఏర్పాటుచేసిన షెడ్

నూతన హంగులతో జంతు వధశాల

వినుకొండ టౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): తిమ్మాయపాలెం రోడ్డులోని జంతు వధశాల నూతన హంగులతో మాంసం విక్రయదారుల కోసం మున్సిపల్ అధికారులు సుందరీకరించారు. పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట మాంసం విక్రయాలు చేపట్టడంతో ప్రజలు ఎదుర్కొన్న నేపథ్యంలో 2009 ఫిబ్రవరి 1న అప్పటి ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు సుమారు రూ.30లక్షలతో తిమ్మాయపాలెం రోడ్డులో జంతువధశాలను నిర్మించారు. మున్సిపల్ అధికారులు మాంసం విక్రయాలను తిమ్మాయపాలెం రోడ్డులోనే విక్రయించాలని అప్పటినుంచి ఇప్పటివరకు ఆదేశించినప్పటికీ విక్రయదారులు ససేమిరా అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విక్రయదారులకు అవసరమైన మౌలిక వసతులను నూతనంగా నిర్మించి విక్రయాలు జంతువధశాలలోనే చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ సూచించారు. విక్రయదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసి బిల్డింగ్ సిద్ధం చేశారు. ఇప్పటికైనా పట్టణంలోని రోడ్లపై విక్రయిస్తున్న మాంసం విక్రయదారులు నూతనంగా ఏర్పాటు చేసిన సౌకర్యాలను వినియోగించుకొని అక్కడే మాంసం విక్రయాలు చేపట్టాలని కోరుతున్నారు.

ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక కృషి

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



పమిడిపాడులో వైద్య శిబిరాన్ని ప్రారంభించి వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

పమిడిపాడు (నరసరావుపేట రూరల్), నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. మండలంలోని పమిడిపాడు గ్రామంలోని సెయింట్ జాన్ హైస్కూలులో ఆదివారం కాటూరి హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ చెకప్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమాన్ని నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించి మాట్లాడుతూ పేదల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, ఎన్‌టీఆర్ వైద్యసేవ ద్వారా పేద ప్రజలకు ఉచితంగా అందిస్తున్న సేవలను వివరించారు. ఈ వైద్యశిబిరంలో 15మంది డాక్టర్లు 300 మందికి సీబీపీ, ఎక్సరే, ఈసీజీ, తదితర పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సయ్యద్ జిలాని, నరసరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు, లాం కోటేశ్వరరావు, కంచేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్ల అణచివేతకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఎస్పీ ఎం.హనుమంతరావు

నరసరావుపేట లీగల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్ల అణచివేతకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు నరసరావుపేట డీఎస్పీ ఎం.హనుమంతరావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరావుపేట పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో మొత్తం వివిధ విభాగాలకు చెందిన 574మంది రౌడీషీటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరిలో లైంగిక నేరాలకు, ఎన్నికల నేరాలకు, శారీరక దాడులకు, రౌడీయిజానికి పాల్పడినవారు ఉన్నట్లు తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని ప్రతి పోలీస్‌స్టేషన్లో టాప్ టెన్‌లో ఉన్న 130మంది రౌడీషీటర్లకు ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. మరో 20మంది టాప్‌టెన్‌లో ఉన్న రౌడీషీటర్లు హాజరు కావాల్సి ఉందన్నారు. నూతన ప్రణాళికలో భాగంగా ప్రతి రౌడీషీటర్ వారి పరిధిలోని పోలీస్‌స్టేషన్లో ప్రతి ఆదివారం హాజరు కావాల్సి ఉంటుందన్నారు. అనివార్య కారణాలవల్ల హాజరు కాలేకపోతే దానికి సంబంధించి సమాచారం సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారికి తెలియపరచాలన్నారు. పోలీస్ స్టేషనుకు హాజరైన సమయంలో సిబ్బంది వారం రోజుల్లో సదరు రౌడీ షీటర్‌ను ఎవరెవరు కలిశారు, ఏమేమి చేశారు తదితర అన్ని వివరాలు పూర్తిగా నమోదు చేసి డిజిటలైజేషన్ చేస్తామన్నారు. వారి ప్రవర్తనను అనునిత్యం పరిశీలిస్తుంటామన్నారు. రౌడీషీట్లు ఎవరైనా కళాశాల వద్ద పాఠశాల వద్ద విద్యాసంస్థల వద్ద కనిపించినట్లయితే నేరం చేయడానికి వచ్చినట్లు భావించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రౌడీషీటర్లు కొంతమంది గంజాయి సేవించడం, సరఫరా చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని అటువంటి వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. వారిపై పీడీ యాక్ట్ మోపి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలిస్తామన్నారు. పది సంవత్సరాలపాటు ఏ విధమైన నేర చరిత్ర లేని రౌడీషీటర్లపై ఎస్పీ అనుమతితో సదర్ రౌడీషీటును తొలగించే అవకాశం ఉందన్నారు. కొందరు రౌడీషీటర్లు 30 సంవత్సరాల క్రితం రౌడీగా షీట్ ఓపెన్ చేయబడి ఐదు సంవత్సరాలకు ఒకసారి చొప్పున నేరాలకు పాల్పడుతున్నారన్నారు ఇటువంటి వారిపై జీవితాంతం షీట్ ఉంటుందని ఈ అంశాన్ని గమనించాలన్నారు. రౌడీ షీటర్లు తమ ప్రవర్తన మార్చుకొని ఆనందదాయకమైన జీవితం గడపాలని రౌడీ షీటర్లకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రవర్తించినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

25 మంది బైండోవర్

కాగా రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని 25 మంది రౌడీ షీటర్లకు తహసీల్దార్ వద్ద భవిష్యత్తులో ఎటువంటి నేరాలు పాల్పడకుండా పాల్పడితే ఐదు లక్షల మేరకు ఆస్తిని జప్తు చేసేవిధంగా బైండోవర్ చేసినట్లు రెండో పట్టణ సీఐ సీహెచ్ ప్రభాకర్ రావు తెలిపారు.



ప్రశంసాపత్రాలను చూపుతున్న వేల్పూరు విద్యార్థులు

బాలోత్సవంలో వేల్పూరు విద్యార్థుల సత్తా

వేల్పూరు (శావల్యాపురం), నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో జరిగిన బాలోత్సవంలో వేల్పూరు జడ్పీ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 35మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో బహుమతులను గెలుచుకున్నట్లు హెచ్ఎం మహబూబ్ సుభాని ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మూగ నాటికలో విద్యార్థి ఇజ్రాయెల్, జూనియర్స్ విభాగంలో మూగనటనకు, సీనియర్స్ లఘునాటికలో తమ పాఠశాల విద్యార్థులకు జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి లభించినట్లు తెలిపారు. ఏకపాత్రాభినయం జూనియర్స్ విభాగంలో విద్యార్థిని త్రివేణి, మ్యాప్ పాయింటింగ్‌లో విద్యార్థి మురళికి జిల్లాస్థాయిలో కన్సోలేషన్ బహుమతులు లభించినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను, వారికి ప్రేరణనిచ్చిన గైడ్‌టీచర్ జ్యోతి శ్రీనివాసరావును జడ్పీటీసీ పారా హైమావతి, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని, ఎస్ఎంసీ చైర్మన్ దన్నవరపు శ్రీనివాసరావు, వివేకానంద పూర్వవిద్యార్థుల కమిటీ అధ్యక్షుడు సంద్రపాటి చలపతిరావు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

కేర్ పబ్లిక్ స్కూల్‌లో జవహర్ నవోదయ మోడల్ టెస్టు

నరసరావుపేట టౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కేర్ పబ్లిక్ స్కూల్‌లో జవహర్ నవోదయ మోడల్ టెస్ట్ ఆదివారం నిర్వహించారు. 2026-27 విద్యా సంవత్సరంలో జవహర్ నవోదయ విద్యా సంస్థల ఆరో తరగతిలో ప్రవేశానికి జరిగే పరీక్షకు మోడల్ పరీక్ష నిర్వహించారు. 150మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ప్రథమ బహుమతి రొంపిచర్లకు చెందిన ఎస్.హర్షిణి, ద్వితీయ బహుమతి ఒంగోలుకు చెందిన డీ ఆశ్రిత్, తృతీయ బహుమతి బొగ్గరంనకు చెందిన జీ సహస్ర కైవసం చేసుకున్నారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని రూ.10, 5, 3వేలు నగదు బహుమతులను విజేతలకు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్‌కే నాగూర్‌వలి, చైర్మన్ కే కోటిరెడ్డి, కరస్పాండెంట్ కే జ్ఞాన సుందరి, డైరెక్టర్ డీ శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ అధ్యాపకుడు వై రాజారెడ్డి, ఉపాధ్యాలు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

● జాబ్స్ కో ఆర్డినేటర్ శ్రీలక్ష్మి

శావల్యాపురం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన సంస్థ, స్కిల్ డెవలప్‌మెంట్, సీడాప్, డీఆర్‌డీఏల సంయుక్త ఆధ్వర్యంలో రిటైల్ సేల్స్ అసిస్టెంట్స్, కంప్యూటర్ కోర్సుల్లో అందిస్తున్న ఉచిత శిక్షణ తరగతులను, ఉద్యోగావకాశాలను గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని జాబ్స్ కో ఆర్డినేటర్ శ్రీలక్ష్మి ఆదివారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ, కోటప్పకొండలోని డీఆర్‌డీఏ ట్రైనింగ్ సెంటర్‌లో డిసెంబరు 1నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. 18 నుంచి 27 ఏళ్లలోపు యువతీ యువకులకు కంప్యూటర్ బేసిక్స్, స్పీడ్‌టైపింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, జాబ్స్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ నేర్పిస్తామన్నారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ పూర్తి చేసినవారు అర్హులన్నారు. 3 నెలల శిక్షణ అనంతరం మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. శిక్షణలో ఉచిత భోజనం, వసతి కల్పించడంతో పాటు సర్టిఫికెట్‌లు అందజేస్తామని తెలిపారు. వివరాలకు 7288059665 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

గురుకుల పాఠశాల వంట గదికి భద్రత కరువు

నూజెండ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాత ఉప్పలపాడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల వంట గదికి భద్రత కరువైంది. ఆదివారం ఓ కుక్క వంట గదిలోకి వచ్చి ఆహార పదార్థాలను పాడుచేసింది. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించగా మధ్యాహ్నం విద్యార్థులు భోజనం చేసిన తర్వాత మజ్జిగ పులుసును కుక్క తాగిందని తెలుసుకొని దానిని పారబోయించినట్లు తెలిపారు. 600మంది విద్యార్థులుంటున్న పాఠశాలలో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆంగ్ల భాషపై శిక్షణ

నరసరావుపేట కల్చరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆంగ్ల భాషపై 40రోజుల ఆన్‌లైన్ శిక్షణ తరగతులలో భాగంగా ఒకరోజు ఓరియేంటేషన్ కార్యక్రమాన్ని ఆదివారం ఎంఏఎం కళాశాలలో నిర్వహించారు. విల్‌కాన్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ రామేశ్వర్‌గౌడ్ ఉపాధ్యాయులకు ఇంగ్లీషుపై శిక్షణ ఇచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 16 జిల్లాలలో 25వేల మందికి శిక్షణ ఇచ్చినట్లు డైరెక్టర్ చెప్పారు. ప్రస్తుతం అనకాపల్లి, పల్నాడు జిల్లాలో 15వందల మందికి ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయులు అయనను ఘనంగా సత్కరించారు.

ఫోర్జరీ సంతకంతో నిధుల విడుదల

● పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

వినుకొండటౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): సంతకాన్ని ఫోర్జరీ చేసి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.7లక్షలు విడుదల చేసిన పంచాయతీ కార్యదర్శి (పీఎస్)పై చర్యలు తీసుకోవాలని శావల్యాపురం మండలం పోట్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్ పోపూరి జ్యోతి అధికారులను డిమాండ్ చేశారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, గతంలో గ్రామంలో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు బిల్లులు చెల్లించకుండా తమ ప్రమేయం లేకుండా ఫోర్జరీ సంతకాలతో రూ.7లక్షలు విడుదల చేశారన్నారు. ఇదేమని అడిగితే తనపై, తన భర్తపై దుర్భాషలాడారని చెప్పారు. పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసి పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆమెతో పాటు జుజ్జూరి ఐరామ్మూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు బోడెపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



బొల్లాపల్లి అడవుల్లో డ్రోన్ విజువల్స్‌ను పరిశీలిస్తున్న ఎస్ఐ సయ్యద్ సమీర్ బాషా

అటవీ ప్రాంతంలో డ్రోన్‌లతో గాలింపు

బొల్లాపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పల్నాడు అటవీ ప్రాంతాన్ని బొల్లాపల్లి పోలీసులు ఆదివారం డ్రోన్ సాయంతో గాలింపు చేపట్టారు. మూడు డ్రోన్‌లతో అటవీ ప్రాంతాన్ని మొత్తం జల్లెడ పట్టారు. ఎక్కడైనా గంజాయి సాగుపై, పేకాట ఆడుతున్నారా అని చూశారు. మండల పరిధిలో ఎక్కడైనా పేకాట, కోడి పందేలు, నాటు సారా, గంజాయి మొక్కల పెంపకం గురించి తెలిస్తే వెంటనే 9440796249 నెంబర్‌కు ఫోన్‌చేసి తెలియజేయాలని ఎస్ఐ సయ్యద్ సమీర్ బాషా కోరారు.

ఉపాధి శ్రామికుల ఆవేదన

ఈపూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొచ్చర్ల గ్రామంలో 2400 మంది ఉపాధి శ్రామికులు నాలుగు వారాలుగా వేతనాలు అందక ఆవేదన చెందుతున్నారు. వారికి సుమారు రూ.6 లక్షల మేర వేతనం రావాల్సి ఉంది. కొచ్చర్ల చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు ఇతర బ్యాంకులతో అనుసంధానం కావడంతో సమస్య తలెత్తిందని ఉపాధిహామీ పథకం అధికారులు అంటున్నారు. ఐఎఫ్ఎస్‌సీ కోడ్ మారడం వల్ల శ్రామికుల ఖాతాలకు వేతనం జమ కావడం లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వేతనాలందే విధంగా చూడాలని శ్రామికులు కోరుతున్నారు.

రొంపిచర్లలో నేటి నుంచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ జట్టుకు శిక్షణ

రొంపిచర్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన రొంపిచర్ల గ్రామంలో రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ జట్టుకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఫిజికల్ డైరెక్టర్ సైదయ్య ఆదివారం తెలిపారు. సీనియర్ బాలికల విభాగంలో ఎంపికైన 16 మంది క్రీడాకారులకు శిక్షణ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. 15 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రత్తిపాటి

19 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిలకలూరిపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నాదెండ్ల మండలానికి చెందిన 19 మందికి రూ.7.1 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం ఆయన నివాసంలో పంపిణీ చేశారు. ముందస్తు చికిత్స నిమిత్తం పట్టణానికి చెందిన మూడవత్ లక్ష్మీ భాయికి రూ.70 వేల ఎల్‌వోసీని అందచేశారు. కార్యక్రమంలో నాదెండ్ల మండల టీడీపీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, మండల టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, వలేటి హిమవంత రావు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్‌లో ధనలక్ష్మి కళాశాల జట్టు విజయం



విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

ఈపూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన అంతరకళాశాలల మహిళల బాస్కెట్ బాల్ పోటీలలో ఈపూరు మండలం ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాల జట్టు విజేతగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ చుండు వెంకట్రావు తెలిపారు. గత నెల 28, 29వ తేదీలలో రెండు రోజుల పాటు పోటీలు జరిగాయని చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ధనలక్ష్మి వ్యాయామ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, యూనివర్సిటీ పరిశీలకులు దాసరి సూర్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు విజేతలకు బహుమతులు అందజేశారు.

మెడికల్ కాలేజీ నిర్వహణలో పీపీపీ విధానం వద్దు

● వైసీపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట రూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులకు వైద్యవిద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించి కళాశాలల నిర్మాణాలు చేపట్టిందని వైసీపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని 24వ వార్డులో ఆదివారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజలతో కోటి సంతకాల కార్యక్రమం చేపడతున్నామన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలను ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో 24వ వార్డునాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టల్ ఏజెంట్ల నూతన సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం

చిలకలూరిపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జాతీయ చిన్న మొత్తాల ఏజెంట్ల సంక్షేమ సంఘం పట్టణ శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం స్థానిక వివేకానంద కాంప్లెక్స్ లో ఉన్న మెడికల్ అసోసియేషన్ హాలులో జరిగింది. సంఘం రాష్ట్ర నాయకుడు కొత్తూరు సాంబశివ రావు నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడు గుంటుపల్లి ఎస్ఏ భాస్కర్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కొప్పురావూరి వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు బొప్పూడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు బిట్రా వెంకటరామారావు, కార్యదర్శి నాయుడు శ్రీదేవి, సహాయ కార్యదర్శి సత్యనారాయణమూర్తి, కోశాధికారి కంచర్ల ఆదినారాయణ, కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.



సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ తదితరులు

వాసవి కల్యాణ మండపంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం

● పాల్గొన్న స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్

నరసరావుపేట టౌన్. నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలో వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం రాత్రి ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ హాజరు అయ్యారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజధానిలో 58అడుగుల క్యాంస్య విగ్రహం, స్మృతి వనం, మ్యూజియం, లైబ్రరీ నిర్మాణం ఏర్పాటు గురించి చర్చించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అత్తులూరి సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు జి.సత్యనారాయణ, శ్రీవాసరి కన్యాకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షుడు కె.మోహర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మంజుల ఆంజనేయులు కుటుంబానికి సీఎం సహాయ నిధి సాయం

రొంపిచర్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సంతగుడిపాడుకు చెందిన తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మంజుల ఆంజనేయులు ఇటీవల మృతి చెందాడు. కాగా అతని కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1.49 లక్షలు చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు వారి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇప్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోంద్రు శ్రీనివాస రావు, కోమటినేని రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు జున్నుసాహెబ్‌కు స్ఫూర్తి అవార్డు

యడ్లపాడు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): యడ్లపాడు మండలం కొండవీడు జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు డాక్టర్ జున్నుసాహెబ్ విద్యారంగానికి చేసిన విశిష్ట సేవకు గుర్తింపుగా శారదా ఎడ్యుకేషన్ సొసైటీ అందించే జాతీయ ఉపాధ్యాయ స్ఫూర్తి అవార్డు-2025కు ఎంపికయ్యారు. విద్యార్థులకు వినూత్న బోధన, చేతిరాత నైపుణ్యాల పెంపు, సామాజిక సేవ, గ్రీన్ వారియర్స్ సంస్థ ద్వారా పర్యావరణ పరిరక్షణలో ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బిర్లా ప్లానిటోరియంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్‌కుమార్, శారదా సొసైటీ వ్యవస్థాపకుడు కమలా మనోహర్‌ల చేతుల మీదుగా జున్నుసాహెబ్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

అంకిత భావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు

● నడికట్టు రామిరెడ్డి

నాదెండ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు వృత్తిలో ఉన్నా, పదవీ విరమణ చేసినప్పటికీ సమాజంలో ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందని గోల్కొండ గ్రూపు సంస్థల అధినేత నడికట్టు రామిరెడ్డి అన్నారు. సాతులూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన ధనేకుల జోత్స్న సన్మాన కార్యక్రమంలో ఆయన ఆదివారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరావు, విశ్రాంత అధికారులు రఘుకుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు.